/manamnews
www.manamnews.com


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
13-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 224
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, బుధవారం, తిథి : చతుర్దశి తె.02.21 వరకు, నక్షత్రం: మఖ, తె:02.01 వరకు, వర్జ్యం: ఉ.10.58-12.46 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.47-12.36 వరకు, రాహుకాలం: మ.12.12-01.43 వరకు




రాజద్రోహంపై పిటిషన్లు..
రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు



# అంగన్వాడీ అప్‌గ్రేడ్

3989 మినీ అంగన్వాడీలను ఉన్నతీకరిస్తూ జీవో

రిటైర్మెంట్ వయసు 65 ఏండ్లుగా సర్కారు ఖరారు

విరమణ వేళ టీచర్లకు లక్ష, హెల్పర్లకు 50 వేలు

50 ఏండ్లలోపు వారికి రూ.2 లక్షల ప్రమాద బీమా

వయసుమీరిన వారికి రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా




రిటైర్ అయిన మరుసటి నెల నుంచి ఆసరా పెన్షన్

పదవీ విరమణ పొందిన సిబ్బందికి ఆర్థిక సాయం

సీఎం కేసీఆర్‌కు మంత్రి సత్యవతిరాథోడ్ కృతజ్ఞతలు

వివరాలు.. 2లో




## ఏసీబీ కోర్టులో చంద్రబాబు పిటిషన్ కొట్టివేత

చంద్రబాబుకు జైల్లోనే ఎక్కువ భద్రత..

హౌస్ రిమాండ్‌లో ఏమైనా జరిగితే ఎవరిది బాధ్యత?: ఏసీబీ జడ్జి

బెయిల్ పిటిషన్‌పై నేడు హైకోర్టులో విచారణ

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు హౌస్ కస్టడీపై ఏసీబీ కోర్టు తీర్పును వెల్లడించింది. హౌస్ కస్టడీ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు న్యాయమూర్తి తిరస్కరించారు. జైలు రిమాండ్‌ను హౌస్ రిమాండ్‌గా మార్చాలన్న పిటిషన్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. దీంతో సీఐడీ వాదనలతో కోర్టు ఏకీభవించినట్లయ్యింది. సోమవారం ఉదయం నుంచి ఈ తీర్పుపై నెలకొన్న ఉత్కంఠకు మంగళవారం సాయంత్రానికి తెరపడింది. అయితే.. ఈ తీర్పు తర్వాత చంద్రబాబు తరపు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు తెలిసింది.

వివరాలు.. 11లో



కొత్త భవనంలో రోజుకో కొత్త అంశం

కొత్త పార్లమెంట్‌లో ప్రత్యేక సెషన్ వేళ..

సిబ్బందికి కొత్త యూనిఫాం..!

ఈనెల 18 నుంచి 22 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

11



## 16న రాత్రే నగరానికి అమిత్ షా

17న టూర్ షెడ్యూల్ ఖరారు

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఒకరోజు ముందే ఆయన హైదరాబాద్‌కు ..మిగతా 2లో

# విమోచన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్

17న కేంద్రం ఆధ్వర్యంలో పరేడ్‌గ్రౌండ్‌లో విమోచన దినోత్సవం

కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొంటారని వెల్లడి

రాష్ట్రపతి నిలయంలోనూ ఈసారి ఉత్సవాలు...

వర్చువల్‌గా పాల్గొననున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): ఈ నెల 17న సమైక్యతా దినోత్సవం కాకుండా అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. వేలాదిమంది యువకులు, ..మిగతా 2లో





## రెండు రోజుల్లో ఆర్టీసీ బిల్లుకు ఆమోదం

గవర్నర్‌ను కోరిన ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు

ప్రతి ఉద్యోగి ప్రయోజనాలను పరిరక్షిస్తాం: గవర్నర్

ఆర్టీసి బిల్లుపై గవర్నర్ సానుకూలంగా ఉన్నారు: అశ్వద్ధామ

**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** ఆర్టీసి బిల్లుపై తగిన సూచనలు తీసుకుని రెండ్రోజుల్లో దానికి ఆమోదం తెలపనున్నట్లు గవర్నర్ చెప్పారని ఆర్టీసి జేఏసి నేతలు వెల్లడించారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఇటీవల అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండగా ఈ మేరకు ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలతో గవర్నర్ సమావేశమయ్యారు. కార్మికుల సమస్యలు, విలీన ప్రక్రియకు సంబంధించి పలు సూచనలను గవర్నర్ చేసినట్లు వారు తెలిపారు. బిల్లును వీలైనంత త్వరగా ఆమోదించాలని ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు గవర్నర్‌ను కోరారు. సుమారు నెల రోజుల నుంచి ఆర్టీసి విలీన బిల్లు పెండింగ్‌లో ఉందని ఆ విషయాన్నే గవర్నర్ తమిళిసై దృష్టికి తీసుకెళ్లినట్లు వారు చెప్పారు. తన వద్దకు ప్రభుత్వం నుంచి నాలుగు రోజుల క్రితమే



సాంకేతిక సమస్య కొలిక్కి..

ఎట్టకేలకు భారత్ వీడిన కెనడా ప్రధాని

కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వీడ్కోలు

2



## తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు?..

వారం తర్వాతే క్లారిటీ!

**అమరావతి/హైదరాబాద్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** ఈ ఏడాది చివర్లో జరగనున్న అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు మరో నాలుగైదు నెలలు వాయిదా పడతాయా? వచ్చే ఏడాది ఏప్రిల్ మే నెలల్లో జరగనున్న లోక్ సభ ఎన్నికలతో పాటు ఈ అయిదు రాష్ట్రాల ఎన్నికలు నిర్వహిస్తారా? డిసెంబరులో జరగాల్సి ఉన్న తెలంగాణా ఎన్నికలు కూడా అప్పుడే జరుగుతాయా? దీనికి సంబంధించి ఈ నెల 18 నుండి 22 వరకు జరగబోయే పార్లమెంటుప్రత్యేక సమావేశాల్లో క్లారిటీ వస్తుందని రాజకీయ పండితులు అంటున్నారు. అంటే రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకే సారి ఎన్నికలు జరిగే అవకాశాలున్నట్లే. తెలంగాణా అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది డిసెంబరులో జరగనున్నాయని ఇంతవరకు అందరూ ..మిగతా 2లో

## గతంలోనూ ఈ జిమ్మిక్కులు చూశాం



ప్రజల అటెన్షన్ను పక్కదారి పట్టించేందుకు మోదీ కుట్ర

తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ఎత్తగొట్టేందుకే జమిలి

జమిలి ఎన్నికలు వచ్చినా మాకు ఎలాంటి నష్టం లేదు

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు అనుకూలంగానే ప్రజల తీర్పు

మేము బీజేపీతో కుమ్మక్కయ్యామనడం అర్థరహితం

విపక్షం 'విరోధుల'మయం సారుదే విజయం

మీడియాతో ఇష్టాగోష్టిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

వివరాలు.. 11లో

మంచిమాట

మనిషిలో ప్రేమ ఆకాశమంత ఉంటే సరిపోదు,
అణువంత అర్థం చేసుకునే మనసు కూడా ఉండాలి.
అలాగే సముద్రమంత సంపద ఉంటే సరిపోదు,
సమయానికి సాయం చేసే గుణం కూడా ఉండాలి.

శుభోదయం

## నేడు హుస్నాబాద్‌కు ట్రబుల్ షూటర్

హుస్నాబాద్‌లో గులాబీ గర్జన

గులాబీ శ్రేణులకు దిశనిర్దేశం

నాడు కమ్యూనిస్టుల కంచుకోట నేడు గులాబీకి కంచుకోట



3

## సాంకేతిక సమస్య కొలిక్కి..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 : జీ20 సదస్సు కోసం భారత్ వచ్చిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో.. తన విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఇక్కడే చిక్కుకుపోయారు. ఆ సాంకేతిక లోపాన్ని సరిదిద్దినట్లు కెనడా ప్రధాన మంత్రి కార్యాలయం మంగళవారం వెల్లడించింది. దాంతో ఈ మధ్యాహ్నం ఆయన భారత్ వీడారు. ఆయనకు కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వీడ్కోలు పలికారు. 'కేంద్ర ప్రభుత్వం తరపున కెనడా ప్రధానికి విమానాశ్రయంలో వీడ్కోలు పలికాను. జీ20 సదస్సుకు హాజరైనందుకు కృతజ్ఞతలు తెలియజేశాను' అని మంత్రి వెల్లడించారు. దీనికిముందు ప్రధానమంత్రి విమానానికి తలెత్తిన సాంకేతిక లోపం పరిష్కారమైనట్లు కెనడా పీఎంఓ ప్రెస్ సెక్రటరీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఒకవైపు ట్రూడోను తీసుకెళ్లడానికి మరో విమానం భారత్కు వస్తోన్న తరుణంలో.. ఈ సమస్య కొలిక్కి రావడం గమనార్హం. కెనడాలో ఖలిస్థానీ సానుభూతిపరుల ఆందోళనలపై భారత్ అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. ట్రూడో ప్రభుత్వం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే జీ20 సదస్సుకు వచ్చిన ట్రూడో పర్యటన సాంతం అసౌకర్యంగానే కనిపించారు. ఈ సమయంలో ఆయన్ను తన విమానమే ఇబ్బందిపెట్టేసింది. దాంతో ఆదివారం సాయంత్రమే భారత్ వీడాల్సిన ఆయన.. రెండు రోజుల తర్వాత వెళ్లిపోయారు.

## భయపెడుతున్న నిఫా వైరస్

కేరళ, సెప్టెంబర్ 12 : ప్రమాదకరమైన నిఫా వైరస్ దేశంలో మరోసారి కలకలం రేపుతోంది. కేరళ రాష్ట్రం కోజికోడ్లో జ్వరం కారణంగా రెండు అసహజ మరణాలు సంభవించాయి. దీంతో కేరళ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఈ మరణాలకు నిఫా వైరస్ ఇన్ఫెక్షన్ కారణమని ఆరోగ్య శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కోజికోడ్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఈ ఇద్దరూ మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ముగ్గురు చిన్నారులతో సహా మొత్తం నలుగురు రోగులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు తెలిపారు. చనిపోయిన వారిలో ఒకరి బంధువు 22 ఏళ్ల వ్యక్తి ప్రస్తుతం ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 4, 9 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు పిల్లలు, 10 నెలల శిశువు కూడా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. మృతి చెందిన ఇద్దరి నమూనాలను పూణేలోని ల్యాబ్కు పంపినట్లు తెలిపారు. ఆ ఫలితాలు మంగళవారం సాయంత్రానికి వస్తాయని పేర్కొన్నారు. మరోవైపు నిఫా వైరస్ అనుమానంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ శాఖ మంత్రి వీణా జార్జ్ సోమవారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. కాగా దక్షిణ భారతదేశంలో తొలిసారి నిఫా వైరస్ కేసు మే 19, 2018లో కోజికోడ్ జిల్లాలోనే బయటపడింది. ఈ వైరస్ కారణంగా 2018, 2021లో మరణాలు నమోదయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. జంతువుల నుండి ప్రజలకు ఈ వైరస్ వ్యాపిస్తుంది. కలుషితమైన ఆహారం, ఈ వ్యాధి బారినపడిన వారి నుంచి ఇది నేరుగా మరో వ్యక్తికి సంక్రమిస్తుంది. ఈ వైరస్ లక్షణాలు తొందరగా బయటపడవు. ఈ వైరస్ కొందరిలో మెదడువాపుకు కారణమవుతుంది. ఒకసారి ఈ వైరస్ ఒంట్లోకి ప్రవేశించాక సాధారణంగా సగటున తొమ్మిది రోజుల్లో లేదా 4నుంచి 15 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి.

## 16న రాత్రే నగరానికి అమిత్ షా

(మొదటిపేజీ తరువాయి)

చేరుకుంటారు. 17న సికింద్రాబాద్ పరేడ్గ్రౌండ్లో జరిగే హైదరాబాద్ విమోచన దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. 16న మహారాష్ట్రలోని ఔరంగాబాద్ ఎయిర్పోర్టు నుంచి ఐఏఎఫ్ ప్రత్యేక విమానంలో రాత్రి 8 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. ఆదివారం ఉదయం 8.30 గంటలకు సీఆర్పీఎఫ్ ఆఫీసర్స్ మెస్ నుంచి రోడ్డుమార్గాన సికింద్రాబాద్లోని పరేడ్గ్రౌండ్కు చేరుకుంటారు. ఉదయం 9 నుంచి 11 గంటల దాకా హైదరాబాద్ విమోచన దినోత్సవంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్ ఇతర పోలీసు బలగాల వందనం స్వీకరిస్తారు. అనంతరం రోడ్డుమార్గాన శంషాబాద్ ఎయిర్పోర్టుకు చేరుకుని ఉదయం 11.50 నిమిషాలకు ఐఏఎఫ్ ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళతారు.

## రాజద్రోహంపై పిటిషన్లు..



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 : వలసపాలన నాటి రాజద్రోహం (ఐపీసీ 124ఏ సెక్షన్) రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీం కోర్టు మంగళవారం రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. కనీసం ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసులను విచారిస్తుందని తెలిపింది. ప్రస్తుతం శిక్షాస్మృతి నిబంధనల్లో మార్పులు చేర్పులు చేపడుతున్న నేపథ్యంలో.. విస్తృత ధర్మాసనానికి సిఫార్సు చేయడాన్ని వాయిదా వేయాలన్న కేంద్రం అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. సంబంధిత పత్రాలను సీజేఐ ఎదుట ఉంచాలని, తద్వారా రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుపై తదుపరి చర్యలు తీసుకుంటారని రిజిస్ట్రీని ఆదేశించింది. భారత శిక్షాస్మృతిని పునఃపరిశీలించడంపై సంప్రదింపులు కీలక దశలో ఉన్నాయని కేంద్రం చెప్పడంతో మే 1న ఈ పిటిషన్లపై విచారణను సుప్రీం కోర్టు వాయిదా వేసింది. ఈ క్రమంలోనే ఆగస్టు 11న ఐపీసీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ చట్టాలను వేరే కొత్త చట్టాలతో భర్తీ చేయనున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లోక్సభలో మూడు బిల్లులను ప్రవేశపెట్టారు. రాజద్రోహ సెక్షన్ను పూర్తిగా రద్దు చేస్తూ బిల్లులో ప్రతిపాదనలు చేశారు. ఈ క్రమంలోనే సుప్రీం కోర్టు తాజా నిర్ణయం వెలువరించింది. ఇదిలా ఉండగా.. రాజద్రోహం సెక్షన్ను సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ 16 నెలల క్రితమే నిలుపుదల చేసిన విషయం తెలిసిందే. ఐపీసీలోని సెక్షన్ 124ఏ కింద ఎలాంటి కేసులూ నమోదు చేయొద్దని, వలస పాలకులు తెచ్చిన ఆ చట్టాన్ని సమీక్షించాలని ఆయన గతేడాది మే 11న కేంద్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేశారు.

# అంగన్వాడీ అప్గ్రేడ్



హైదరాబాద్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లు, మినీ అంగన్వాడీలు, సహాయకులకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. అంగన్వాడీ టీచర్లు, సహాయకుల డిమాండ్లపై కేసీఆర్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. అంగన్వాడీలకు సంబంధించి ఇప్పటికే పలు జీవోలు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం తాజా మరో జీవో జారీ చేసింది. దేశంలో ఎక్కడాలేని విధంగా పదవీ విమరణ సమయంలో అంగన్వాడీల సేవలకు గుర్తింపుగా ఆర్థిక సాయాన్ని ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్వాడీ టీచర్లు, సహాయకుల్లో 50 ఏండ్లలోపు వారికి రూ.2 లక్షలు బీమా సదుపాయం, 50 ఏండ్లు దాటిన వారికి రూ.2 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వనున్నట్టు తెలిపింది. రాష్ట్రంలోని 3,989 మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేస్తూ రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఉద్యోగ విరమణ వయసును 65 ఏండ్లుగా నిర్ణయించిన ప్రభుత్వం.. పదవీ విరమణ సమయంలో అంగన్వాడీ టీచర్లకు రూ.లక్ష, మినీ అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ హెల్పర్లకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించేవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది. దురదృష్టవశాత్తు సర్వీస్లో ఉన్న అంగన్వాడీ టీచర్లు మరణిస్తే తక్షణ సాయం కింద రూ.20 వేలు, హెల్పర్కు రూ.10 వేల ఆర్థిక సాయం అందించనున్నది. అంగన్వాడీల డిమాండ్లను మానవీయ దృష్టిలో పరిష్కరించిన సీఎం కేసీఆర్కు స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్తోపాటు యూనియన్ల ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు.

**ఆత్మీయ సమావేశం**

రాష్ట్రంలోని పలు అంగన్వాడీ యూనియన్ల ప్రతినిధులతో మంగళవారం హైదరాబాద్లోని స్త్రీ, శిశు సంక్షేమశాఖ కమిషనరేట్ ప్రాంగణంలో మంత్రి సత్యవతిరాథోడ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి భారతి హోళికెరీ, జాయింట్ డైరెక్టర్లు లక్ష్మీదేవి, సునంద, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, మినీ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు వరలక్ష్మి, టీఎన్జీవో నేత నిర్మలతోపాటు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఆయా యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా యూనియన్ల ప్రతినిధులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తాము అడగకపోయినా తమ ఆకాంక్షలను నెరవేర్చిందని సంతోషం వ్యక్తంచేశారు. చిరుద్యోగులమైన తమకు సీఎం కేసీఆర్ పెద్దమనసుతో అక్కున చేర్చుకున్నారని కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి సత్యవతి రాథోడ్ ఎప్పటికప్పుడు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్రావు దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించారని, అందుకు వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

**పని ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు**

అంగన్వాడీలకు పని ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టామని మంత్రి సత్యవతిరాథోడ్ వివరించారు. గ్రోత్ మానిటరింగ్ కార్డులు ఇతరత్రా అంశాలపై పనిఒత్తిడి తగ్గించేందుకు ప్రత్యేక యాప్ రూపొందించి సరళీకృతం చేస్తామని తెలిపారు. దేశంలో ఎకడా లేనివిధంగా అంగన్వాడీలకు అత్యధిక వేతనాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే అంగన్వాడీ టీచర్లకు రూ.13,650, మినీఅంగన్వాడీ టీచర్లు, సహాయకులకు రూ.7,800 చొప్పున వేతనాలు అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

**అంగన్వాడీల గౌరవాన్ని పెంచిన ఘనత సీఎం కేసీఆర్దే**

గత ప్రభుత్వాల హయాంలో నిరాదరణకు గురైన అంగన్వాడీలకు ఆత్మగౌరవాన్ని కల్పించిన ఘనత సీఎం కేసీఆర్దేనని సత్యవతి రాథోడ్ చెప్పారు. అంగన్వాడీలను టీచర్లుగా సంబోధించాలని ఆదేశాలు జారీ చేయడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 30శాతం పీఆర్సీ ఇచ్చారని గుర్తుచేశారు. ప్రభుత్వంపై రూ.115 కోట్ల అదనపు భారం పడినా సరే అంగన్వాడీల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాలనే సంకల్పంతో సర్కారు ముందుకు సాగుతున్నదని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 71 వేల మంది అంగన్వాడీలను కన్నబిడ్డలుగా ఆదరిస్తున్నది కేసీఆర్ ప్రభుత్వమని చెప్పారు. మహిళలు, శిశువుల ఆరోగ్యం కోసం తల్లి తర్వాత తల్లిలాగా సేవలందిస్తున్న అంగన్వాడీలకు అంతే గౌరవం దక్కాలన్నదే సీఎం కేసీఆర్ అభిమతమని వివరించారు. మహిళల సాధికారత, సమగ్ర సేవలు, రక్షణ, పోషణ, ఆరోగ్యం కోసం దేశంలోనే అత్యుత్తమంగా పనిచేయడానికి అంగన్వాడీల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

**బాధ్యతలు విస్మరించిన కేంద్రం**

గతంలో అంగన్వాడీల వేతనాల్లో కేంద్రం వాటా 90శాతం, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 10శాతం ఉండేదని, అయితే మోదీ సర్కార్ భారీగా కోతలు విధించిందని మంత్రి సత్యవతి రాథోడ్ వివరించారు. కేంద్రం తన వాటాను 90 నుంచి 60 శాతానికి తగ్గించి, రాష్ట్ర ప్రభుత్వాల వాటాను 10 నుంచి 40 శాతానికి పెంచిందని చెప్పారు. కేంద్రం తన బాధ్యత నుంచి తప్పుకున్నా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను తల్లిలా ఆదరిస్తున్నదని తెలిపారు. పెరిగిన అంగవాడీ టీచర్ల వేతనాల్లో 19శాతం, హెల్పర్ల వేతనాల్లో 17శాతం మాత్రమే కేంద్రం ఇస్తున్నదని స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల వేతనాల్లో 80శాతం, హెల్పర్ల వేతనాల్లో 82శాతం ఇస్తున్నదని వెల్లడించారు. ఇది అంగన్వాడీల పట్ల సీఎం కేసీఆర్ ఔదార్యానికి, వాత్సల్యానికి నిదర్శమని కొనియాడారు.

**రాష్ట్ర పరిధిలో ఉన్న డిమాండ్లన్నీ పరిష్కరించాం: సత్యవతిరాథోడ్**

దేశంలో ఎకడా లేనివిధంగా అంగన్వాడీలకు పెద్దపేట వేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందని మంత్రి సత్యవతిరాథోడ్ పేర్కొన్నారు. సర్వీస్లో ఉన్న అంగన్వాడీ టీచర్ దురదృష్టవశాత్తు మరణిస్తే తక్షణ సాయం కింద రూ.20,000, హెల్పర్లకు రూ.10 వేలు అందిస్తామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అంగన్వాడీలకు ప్రతినెల 14వ తేదీలోపు జీతాలు చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు పదవీ విరమణ తర్వాత ఆసరా పెన్షన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. అంగన్వాడీల సేవలకు గుర్తింపు ఇచ్చిన రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం కేంద్రం పరిధిలో ఉన్న అంశాలపై సమ్మె చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న డిమాండ్లను నెరవేర్చామని చెప్పారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీలు సమ్మె విరమించుకోవాలని విజ్ఞప్తిచేశారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వ పరిధిలోని డిమాండ్లను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# విమోచన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



(మొదటిపేజీ తరువాయి)

మహిళలు పెద్దఎత్తున నిజాంపై పోరాడితే.. ఎంతోమంది ప్రాణాలు కోల్పోతే.. సమైక్యతా దినోత్సవం ఎలా అవుతుందని సీఎం కేసీఆర్ను ప్రశ్నించారు. హైదరాబాద్ ముక్తి దివస్ పేరిట కర్ణాటక, మహారాష్ట్రల్లో ఉత్సవాలు నిర్వహిస్తుంటే.. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ఎందుకు నిర్వహించడం లేదని నిలదీశారు. మంగళవారం కిషన్రెడ్డి హైదరాబాద్లో మీడియాతో మాట్లాడారు. గతేడాది మాదిరిగా ఈ ఏడాది 17న కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పరేడ్గ్రౌండ్లో నిర్వహిస్తున్న విమోచన దినోత్సవంలో కేంద హోంమంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఇందులో పాల్గొనాలని తెలంగాణతో సహా కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ స్టేట్ విమోచనకు సంబంధించి చారిత్రక పరిణామాలకు సజీవ సాక్ష్యంగా నిలిచిన బొల్లారం రాష్ట్రపతి నిలయంలోనూ ఈ సారి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వర్చువల్గా పాల్గొంటారని వెల్లడించారు.

**ఎంఐఎంకు కేసీఆర్ లొంగిపోయి.. విమోచన దినోత్సవాన్ని కాలరాస్తున్నారు**

కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలతో, మజ్లిస్కు వంతపాడుతూ సీఎం కేసీఆర్ విమోచన దినోత్సవ చరిత్రను కాలరాస్తున్నారని కిషన్రెడ్డి విమర్శించారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ అనుమతి ఉంటేనే కేసీఆర్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని ఎద్దేవా చేశారు. విమోచన దినోత్సవం నిర్వహించని మొదటి ద్రోహి కాంగ్రెస్ అయితే.. రెండో ద్రోహి బీఆర్ఎస్ అని మండిపడ్డారు.

తెలంగాణ విమోచన దినోత్సవాలను ఎందుకు అధికారికంగా జరపడం లేదు? ఎంఐఎంకు లొంగిపోయి, తెలంగాణ అస్థిత్వాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారని 2007లో నాటి అధికార కాంగ్రెస్ను ప్రశ్నించిన కేసీఆర్... మరి ఇప్పుడెందుకు అధికారికంగా నిర్వహించడం లేదని ప్రశ్నించారు. చరిత్రను ఈ తరానికి అందించడంలో కాంగ్రెస్ కుట్ర చేస్తే.. ఇప్పుడు ఎంఐఎంకు కేసీఆర్ లొంగిపోయి విమోచన దినోత్సవ చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు.

**బాబు అరెస్టుపై నో కామెంట్**

ఏపీ మాజీ సీఎం చంద్రబాబు అరెస్ట్పై ఓ విలేకరి ప్రశ్నించగా ఎఫ్ఐఆర్లో పేరు లేకుండానే అరెస్ట్ చేశారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పేర్కొన్నారని, ఐతే దానికి సంబంధించిన పూర్తి సమాచారం తమ వద్ద లేదని కిషన్రెడ్డి బదులిచ్చారు.

**గ్రౌండ్ ఇవ్వలేదనడం మూర్ఖత్వం**

తమకు గ్రౌండ్ ఇవ్వలేదని కొందరు(కాంగ్రెస్ పార్టీ నేతలనుద్దేశించి) మూర్ఖత్వంతో ఆరోపణలు చేస్తున్నారని కిషన్రెడ్డి విమర్శించారు. కేంద్రం ఆధ్వర్యంలో అక్కడ విమో చన దినోత్సవాలను నిర్వహించుకోవాలని నిర్ణయిస్తే.. దాన్ని అడ్డుకునేలా కాంగ్రెస్, ఇతర పార్టీలు కుట్ర చేస్తున్నాయని నిందించారు. విమోచన ఉత్సవాలు నిర్వహించాల్సిందిగా.. రాష్ట్రంలోని సర్పంచ్లకు లేఖలు రాస్తున్నట్టు తెలిపారు.

## పివోకేను విలీనం చేస్తాం

### కేంద్రమంత్రి వికె సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 : పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)పై కేంద్ర మంత్రి వీకే సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పీవోకే త్వరలో భారత్లో కలిసిపోతుందని వ్యాఖ్యానించారు. రాజస్థాన్లోని దౌసాలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాంతాన్ని (పీవోకే) భారత్లో విలీనం చేయాలంటూ పీవోకే ప్రజలు చేస్తున్న డిమాండ్లపై మీడియా కేంద్ర మంత్రిని ప్రశ్నించింది. ఇందుకు ఆయన సమాధానిమిస్తూ.. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) తనంతట తానే భారత్లో విలీనమవుతుందన్నారు. అయితే అందుకు కొంత సమయం పట్టొచ్చన్నారు. కాగా, భారతదేశంలో కలుస్తామంటూ ఇటీవలే పీవోకే ప్రజలు భారీ ఎత్తున ఆందోళనలు చేశారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి వీకే సింగ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

# తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు?..

(మొదటిపేజీ తరువాయి)

భావిస్తున్నారు. వచ్చే అక్టోబరు రెండో వారంలో కానీ మూడో వారంలో కానీ ఎన్నికల నగారా మోగుతుందని అంచనా వేస్తున్నారు. తెలంగాణాతో పాటే రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరం, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలకూ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. తెలంగాణాకు డిసెంబరులో ఎన్నికలు జరగాలంటే అక్టోబరు 10 లోపు నోటిఫికేషన్ విడుదల కావాలి. 2024 ఏప్రిల్ మే నెలల్లో ఆంధ్ర ప్రదేశ్ సహ మరో మూడు రాష్ట్రాల ఎన్నికలతో పాటే ఈ డిసెంబరులో ఎన్నికలు జరగాల్సి ఉన్న 5 రాష్ట్రాల ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్నది తాజాగా వస్తోన్న ప్రచారం. జమిలి ఎన్నికల కోసం ప్రయత్నాలు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల బిల్లును ఆమోదించుకోవడం కోసమే ఈ నెల 18 నుండి అయిదు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తోందని ప్రచారం జరుగుతోంది. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై అధ్యయనానికి మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో ఇప్పటికే ఓ కమిటీని ఏర్పాటు చేశారు కూడా. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ వర్గాల నుండి కేటీయార్ కు ఏదైనా సమాచారం అంది ఉండచ్చని భావిస్తున్నారు. 2024 ఏప్రిల్లో ఎన్నికలు జరగాల్సి ఉన్న ఆంధ్ర ప్రదేశ్, సిక్కిం, ఒడిశా, అరుణాచల ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటే తెలంగాణా, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, మిజోరం ఎన్నికలు కూడా జరుగుతాయని అనుమానిస్తున్నారు. అంటే 9 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటే లోక్ సభ ఎన్నికలు ఉంటాయన్నది రాజకీయ పండితుల జోస్యం. 2014లో రాష్ట్ర విభజన జరిగిన వెంటనే ఏపీ తెలంగాణాలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే నాలుగేళ్ల తర్వాత కేసీఆర్ అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. ఆ విధంగా 2019 ఏప్రిల్లో జరగాల్సిన తెలంగాణా ఎన్నికలు 2018 డిసెంబరులో జరిగాయి. షెడ్యూలు ప్రకారం ఈ ఏడాది డిసెంబరులో ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. జమిలి ఎన్నికల ఆలోచన దృష్ట్యా ఈ సారి తెలంగాణా ఎన్నికలు షెడ్యూలు కన్నా నాలుగైదు నెలలు ఆలస్యం అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా దీనికి ఏర్పాట్లు చేస్తోన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## రెండు రోజుల్లో ఆర్టీసీ బిల్లుకు ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

బిల్లు వచ్చినట్లు గవర్నర్ తెలిపారని వారు పేర్కొన్నారు. తమ వద్దకు వచ్చిన బిల్లులో పది సూచనలు చేసినట్లు గవర్నర్ తమతో పేర్కొన్నారని వారు వెల్లడించారు. తాము చెప్పిన సమస్యలపై తమిళిసై సానుకూలంగా స్పందించిందని వారు పేర్కొన్నారు.

**ప్రతి ఉద్యోగి ప్రయోజనాలను పరిరక్షిస్తాం: గవర్నర్**

మరోవైపు ఆర్టీసి బిల్లు వ్యవహారంపై తాజాగా స్పందించిన తమిళిసై ఆర్టీసిలోని ప్రతి ఉద్యోగి ప్రయోజనాలను పరిరక్షించాలన్నదే తన ఆలోచన అన్నారు. ఆర్టీసి విలీనం ఉద్యోగులు ఎప్పటి నుంచో కోరుతున్న భావోద్వేగ అంశమని చెప్పారు. ఉద్యోగుల చిరకాల వాంఛ నెరవేర్చడంలో రాజ్భవన్ అడ్డురాదని గవర్నర్ స్పష్టం చేశారు.

**ఆసుపత్రి సేవలు, ఆర్టీసి అప్పులు**

పదవీ విరమణ పొందిన కార్మికులకు సంస్థ తరపున రావాల్సినవి అందించాలని, పెండింగ్లో ఉన్న రెండు వేతన సవరణ అంశాలు, సిసిఎస్ నిధులను ప్రభుత్వం వాడుకున్న అంశాన్ని, ఆసుపత్రి సేవలు, ఆర్టీసి అప్పులు తదితర అంశాలను తమిళిసై దృష్టికి తీసుకెళ్లామని నాయకులు తెలిపారు. విలీనం అని చెప్పి ప్రభుత్వం మిగతా సమస్యలను వదిలేసిందని, 2017 నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు ఎంత వేతనాలు ఉన్నాయో అంత ఇవ్వాలని గవర్నర్ అడిగామని వారు పేర్కొన్నారు. గవర్నర్ ఆర్టీసి విలీన బిల్లును అమోదిస్తానని తమకు హామీ ఇచ్చారని ఆర్టీసి జేఏసీ నేతలు పేర్కొన్నారు.

**కేంద్రం సమ్మతి తీసుకున్నారా? లేదా?**

గతంలో ఆర్టీసి బిల్లుపై గవర్నర్ తమిళిసైలేవనెత్తిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వివరణ ఇచ్చినా మరికొన్ని సందేహాలపై వివరణ ఇవ్వాలంటూ తమిళిసై అడిగిన విషయం తెలిసిందే. అయితే ఆర్టీసిలో భారత ప్రభుత్వ వాటా 30 శాతం ఉన్నందున కేంద్రం సమ్మతి పొందారా లేదా అన్న విషయమై వివరణ కోరిన గవర్నర్ సమ్మతి పొందినట్లైతే ప్రతిని ఇవ్వాలని లేదంటే చట్టబద్ధత పాటించేలా తీసుకున్న చర్యలను తెలపాలని గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

**ఆర్టీసి స్థిర, చరాస్థులు కార్పొరేషన్లోనే కొనసాగుతాయా?**

సంస్థలోని శాశ్వత, తాత్కాలిక ఉద్యోగుల సంఖ్యను కేటగిరీలు, డిపోల వారీగా మొత్తం సంఖ్యను అందించాలన్న గవర్నర్ కాంట్రాక్ట్, క్యాజువల్, ఇతర ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య కూడా తెలపాలని రాష్ట్ర ప్రభుత్వానికి గవర్నర్ సూచించారు. తాత్కాలిక ఉద్యోగుల కోసం తీసుకునే చర్యల వివరాలు గురించి ప్రభుత్వాన్ని అడిగారు. భూములు, భవనాలు తదితర ఆర్టీసి స్థిర, చరాస్థులు కార్పొరేషన్లోనే కొనసాగుతాయా? లేదా వాటిని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుం టుందా అని గవర్నర్ ప్రశ్నించారు.

బస్సులు నడిపే బాధ్యత ఎవరిదని? ఉద్యోగులు, రోజువారీ ప్రయాణికుల ప్రయో జనాల పరిరక్షణలో కార్పొరేషన్ పాత్ర గురించి వివరాలను చెప్పాలని కోరారు. ఆర్టీసి ఉద్యోగులు ప్రభుత్వ సర్వీసులో చేరిన తర్వాత వారు సంస్థలో డిప్యూటేషన్ పని చేస్తారా? లేదా ఇతర ఏర్పాట్లు చేస్తారా? అనే దానిపై తమిళిసై వివరణ కోరారు.

ఈ అంశాలపై వీలైనంతర త్వరగా స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరిన తమిళిసై బిల్లుపై నిర్ణయం తీసుకునేందుకు ఈ వివరణలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అయితే గవర్నర్ రెండో మారు కోరిన వివరణలను కూడా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంపింది.

## డివైడర్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలి

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం



మిరుదొడ్డి, సెప్టెంబర్ 12, మనం న్యూస్: మిరుదొడ్డి మండల కేంద్రంలో నిర్మిస్తున్న డివైడర్ నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం డిమాండ్ చేశారు. మంగళవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఆర్ అండ్ బి నిధులతో నిర్మిస్తున్న డివైడర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివైడర్ నిర్మాణ పనుల్లో ఇసుక వాడకుండా దుమ్ముతో కూడిన మట్టిని పోస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్నారు. ఇప్పటికే పలువురు కాంట్రాక్టర్ దృష్టికి తీసుకువచ్చినప్పటికి పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. అధికారులు కాంట్రాక్టర్ వద్ద మామూళ్లు తీసుకొని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిర్మాణ పనులు చేసే ప్రదేశంలో ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో సుమారు పది మంది ద్విచక్రవాహనాలపై నుండి పడడంతో తీవ్రగాయాల పాలయ్యారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, రోడ్డుపై ఇసుక, కంకర శుభ్రపరచాలన్నారు. ఆర్ అండ్ బి అధికారులు దగ్గరుండి పనులు పర్యవేక్షించి నాణ్యతతో నిర్మాణ పనులు చేపట్టేలా చూడాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## కళాశాలకు విరాళం అందించిన అధ్యాపకులు

- ఇటీవల రెగ్యులరైజ్ కావడం పట్ల పంపుసెట్ బహుకరణ



మిరుదొడ్డి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోధిస్తున్న అధ్యాపకులు కళాశాలకు విరాళం అందజేయడం చాలా సంతోషకరమని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల క్రమబద్ధీకరించబడిన అధ్యాపకులు రామచంద్రయ్య, శన్నోదేవి, చంద్రయ్య, నరేందర్, కన్నయ్య, సంతోష్, మాధవిలు తమ సర్వీస్ క్రమబద్ధీకరించిన సందర్భంలో తమ కళాశాలకు సుమారు రూ .25 వేల విలువ గల బోరు మోటారు పంప్‌సెట్‌తోపాటు పైపును కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో బోరుమోటారు పాడైపోయి రెండు నెలలు కావడంతో కళాశాలలో విద్యార్థులు నీటి సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నారని, నీటి సమస్యను తొలగించేందుకు తాము కళాశాలకు తమవంతు విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. విరాళం ఇచ్చిన అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపల్ శాలువా కప్పి సన్మానించారు.

## సమ్మెలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు
- నిత్యం మూసి ఉంటున్న మండల వనరుల కేంద్రం



మిరుదొడ్డి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ సమ్మెబాట పట్టడంతో మిరుదొడ్డి మండల వనరుల కేంద్రం మూతపడి ఉంది. ఎంఆర్‌సి మూత పడడంతో విద్యాశాఖకు సంబంధించిన పనులు స్తంభించిపోయాయి. మిరుదొడ్డి మండల కేంద్రంలో పని చేసే ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం గత 11 రోజులుగా సమ్మె చేస్తున్నారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంఈఓ కార్యాలయంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, మెస్సెంజర్‌లు, పూర్తి స్థాయిలో సిఆర్‌పిల వ్యవస్థను సర్వశిక్ష అభియాన్ కింద ప్రవేశపెట్టారు. వారు సమ్మె చేపట్టడంతో ఉపాధ్యాయుల బదిలీలు, సమాచార సేకరణ వంటి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి. సర్వశిక్ష అభియాన్ కింద సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల మందిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 12వ రోజు సమ్మె చేపట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారిని రెగ్యులరైజ్ చేసి వారికి ఉద్యోగ భద్రతతోపాటు ప్రమాద బీమా, ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# రాజీవ్ రహదారి రక్తసిక్తం



- ముగ్గురు మృతి.. ఎనిమిది మందికి తీవ్ర గాయాలు
- ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి హరీష్‌రావు



చిన్నకోడూరు, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : రాజీవ్ రహదారి రక్తసిక్తమైంది. పరీక్ష రాసేందుకు కరీంనగర్ వెళ్లి వస్తున్న విద్యార్థుల కుటుంబాల జీవితాల్లో ఈ ప్రమాదం చీకటిని నింపింది. సిద్దిపేట ఇందూర్ కళాశాలకు చెందిన విద్యార్థులు కరీంనగర్‌లో పరీక్ష రాసి మంగళవారం మధ్యాహ్నం సిద్దిపేటకు తిరుగు ప్రయాణం అవగా అనంతసాగర్ రాజీవ్ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీ కొట్టడంతో ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందగా ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని వేగంగా వచ్చిన క్వాలిస్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థులు సిద్దిపేట పట్టణానికి చెందిన కళావిపిన్ చంద్ర, నేతి నాగరాజు, మిరుదొడ్డి మండలానికి చెందిన పయ్యావుల గ్రీష్మగా గుర్తించారు. గాయపడ్డ వారిని సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

### సంఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి హరీష్‌రావు

రోడ్డు ప్రమాదంపై మంత్రి హరీష్‌రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఉన్నత చదువుల కోసం కలలుగన్న విద్యార్థులు మృతి చెందడం బాధాకరమన్నారు. తీవ్రగా గాయాలైన నలుగురు విద్యార్థుల ను హైదరాబాద్‌కు తరలించాలని ఆదేశించారు. గాయాలైన మిగతా విద్యార్థులకు సిద్దిపేట ప్రభుత్వాసుపత్రిలో ఎప్పటికప్పుడు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, అధైర్య పడొద్దు అండగా ఉంటానని బాధిత విద్యార్థుల కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి మనోధైర్యాన్ని నింపారు. విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

### అధికారుల తీరుపై ప్రజల మండిపాటు

రాజీవ్ రహదారిపై ఇష్టారీతిన లారీలను పార్క్ చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. రహదారిపై ఎన్ని ప్రమాదాలు జరిగినా పోలీస్ అధికారులకు, ఆర్ అండ్ బి అధికారులకు చీమ కుట్టినట్లయినా లేదని, ప్రమాదాల్లో ప్రాణాలు పోయే వరకు పట్టించుకోరా అంటూ విమర్శిస్తున్నారు. శనిగరం స్టేజి మొదలుకొని అనంతసాగర్ భారత్ పెట్రోల్ పంప్ వరకు ఇష్టారీతిన రోడ్డుపైన ఇసుక లారీలను నిలిపినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. సాయంత్రం అయిందంటే చాలు లారీ డ్రైవర్లు హైవే పక్కనే మద్యం సేవించి, ఆ మద్యంసీసాలను రోడ్లపై పగులగొడుతున్నా రని, దారివెంట వెళ్లే మహిళల పట్ల అసభ్య ప్రవర్తనతో వ్యవహరిస్తున్నా రన్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డుపై ఇసుక లారీలు నిలపకుండా చర్యలు తీసుకోవాలన్నారు.




# 'గౌరవెల్లి' ప్రాజెక్టుపై కేసీఆర్ నిర్లక్ష్యం

- పదేండ్లు గడుస్తున్నా రైతులకు చుక్క నీరివ్వలేదు
- హుస్నాబాద్ చిరునామతోనే అన్ని కార్యక్రమాలు
- పర్యాటకులను ఆకర్షించేలా ఎల్లమ్మ చెరువును తీర్చిదిద్దాలి
- కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్



హుస్నాబాద్, సెప్టెంబర్ 12, (మనం న్యూస్) : కుర్చీ వేసుకుని కడుతా ప్రాజెక్టుల నిర్మాణంకు ఏవడు అడ్డు వస్తాడో చూస్తానన్న సీఎం కేసీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ విమర్శించారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొన్నం మాట్లాడుతూ గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులు ఈ ప్రాంత రైతాంగానికి గుండెకాయ అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టును మాత్రం బీఆర్ఎస్ సర్కార్ పూర్తి చేయడంలో విఫలమవుతుందన్నారు. సీమాంధ్ర ప్రభుత్వంలో గౌరవెల్లి ప్రాజెక్టు సొరంగ మార్గం, భూసేకరణ, 70 శాతం పనులను కాంగ్రెస్ పార్టీ పూర్తి చేసిందని ఆయన గుర్తు చేసారు. పదేండ్లుగా అభివద్ధి ప్రధాత అని పిలిపించుకోవడం, భజనలు బంద్ చేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని ఏమి అభివద్ధి చేసారో ఎమ్మెల్యే చెప్పాలన్నారు. హుస్నాబాద్‌కు నా ఓటు హక్కును మార్చుకోవడానికి దరఖాస్తు చేశానని, ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నాను అన్నారు. హుస్నాబాద్ చిరునామతోనే అన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని ఏమి అభివృద్ధి చేసారో ఓట్లు వేసిన ప్రజలకు చెప్పమంటే కొందరు బీఆర్ఎస్ నాయకులు మీడియా ముఖంగా ఈ ప్రాంతంలో నన్ను తిరగనివ్వమనడం సిగ్గుచేటన్నారు. గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతాన్ని ఏమి అభివృద్ధి చేసారో మీ కార్యకర్తలకైనా చెబితే ప్రజలకు తెలుస్తుందన్నారు. 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి నేను ఎంపీగా ఏమి చేసానో ప్రజలందరికీ తెలుసు అన్నారు. సంక్షేమ కార్యక్రమాలను పంచడమే ఎమ్మెల్యే బాధ్యత కాదన్నారు. ఉత్తర తెలంగాణలో కాకతీయులు నిర్మించిన ఎల్లమ్మ చెరువు కట్ట ఎంతో అందంగా ఉందన్నారు. సిద్దిపేటలో ఉన్న చిన్న చెరువును కోమటి చెరువుగా మార్చి పర్యాటక ప్రాంతంగా మార్చితే ఎల్లమ్మ చెరువు ఎంతో పెద్దదని దీనిని ఎమ్మెల్యే ఎందుకు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడంలేదని ఆయన ప్రశ్నించారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధిని అద్భుతంగా చేసి వరంగల్, కరీంనగర్ , సిద్దిపేట నుండి హుస్నాబాద్ పోయి రావాలి ఎల్లమ్మ గుడి దర్శనం చేసుకోవాలి ఎల్లమ్మ చెరువు మీద మనం ఒక్కసారి విహరయాత్ర చేయాలి అనేటువంటి ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించాలని ఆయన డిమాండ్ చేసారు. తెలంగాణ ఉద్యమకారులు కేసీఆర్ సర్కార్‌లో నిర్లక్ష్యానికి గురి అయ్యారని ఆ ప్రభుత్వంకు ఒక సారి కర్రు కాల్చి వాత పెడితే తప్ప బుద్ధి రాదన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని మార్చితేనే మనకు న్యాయం జరుగుతుందనానరు. కాంగ్రెస్ పార్టీని గెలిపించేందకు కార్యకర్తలు కసిగా ఉన్నారని ఆయన తెలిపారు. హుస్నాబాద్ గడ్డ పై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, మంద ధర్మయ్య, జంగపల్లి ఐలయ్య, కంది తిరుపతిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ వల్లపు రాజు, భూక్య సరోజన, నాయకులు ఎం.డీ.హసన్, వెన్న రాజు, బూరుగు కిష్టస్వామి, బందెల కిషన్, వడ్డేపల్లి వెంకటరమణ, అయిత శ్రీధర్, పున్న సది, దూలం శ్రీనివాస్ గౌడ్, చింతకింది శంకర్, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# నేడు హుస్నాబాద్‌కు ట్రబుల్ షూటర్

- హుస్నాబాద్‌లో గులాబీ గర్జన
- గులాబీ శ్రేణులకు దిశనిర్దేశం
- నాడు కమ్యూనిస్టుల కంచుకోట నేడు గులాబీకి కంచుకోట





హుస్నాబాద్, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): గులాబీ శ్రేణులు హుస్నాబాద్ బాట పట్టారు. రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు బుధవారం హుస్నాబాద్‌లో పర్యటించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆనంతరం మండలంలోని శుభం గార్డెన్ వద్ద జరిగే ఎన్నికల సన్నాహక సమావేశానికి మంత్రి హరీశ్‌రావు హజరై గులాబీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారు. ఈ సభకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ హజరవ్వనున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గులాబీ పార్టీ సభ ఏర్పాటు చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. ఎన్నికల సన్నాహక సభగా దీన్ని ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణం నుండి వేలాది మంది కార్యకర్తలు ఈసభకు హజరవుతారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ గల నెలలోనే హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వొడితల సతీశ్‌కుమార్ పేరును అధికారికంగా ప్రకటించడం జరిగింది. వారం రోజుల క్రితం ఎల్కతుర్తి మండలం జగన్నాథపురం గ్రామంలో తన ఎన్నికల ప్రచారానికి కూడా శ్రీకారం చుట్టారు. నియోజకవర్గం నలుమూలల నుండి వేలాది మంది కార్యకర్తలు తరలిరాగా ఉత్సాహంగా ఆయన ఎన్నికల శంఖారావం జగన్నాథపురం నుండి పూరించారు. ఇంకా కాంగ్రెస్, బిజేపీ పార్టీల అభ్యర్థుల పేర్లు ఖరారు కాకముందే ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

### గులాబీ దండులో జోష్..........



ఒకవైపు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోవైపు గులాబీ దండులో జోష్ కనిపిస్తుంది. హరీశ్‌రావు రాక గులాబీ సైన్యంలో మరింత ఉత్సాహన్ని కలిగిస్తోంది. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హరీశ్‌రావు సభకు తరలివెళ్లేందుకు సన్నద్ధం అవుతున్నారు. నియోజకవర్గంలో ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తల బలం గులాబీ పార్టీకి ఉంది. గతంలో కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న హుస్నాబాద్ నేడు పూర్తిగా గులాబీ కోటలా మారిపోయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఆ పార్టీ వరుసగా విజయాన్ని నమోదు చేస్తూ తన ఆధిపత్యాన్ని చెలాయిస్తూ వస్తుంది. నియోజకవర్గంలో లక్ష 50 వేల మంది వివిధ ప్రభుత్వ పథకాలకు చెందిన లబ్ధిదారులు ఉండటం గమనార్హం. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ విజయం నమోదు చేసి రికార్డు సృష్టించాలని గులాబీ సైన్యం ఉవ్విల్లూరుతుంది. మూడు జిల్లాలకు విస్తరించి ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతిపక్ష నేతలకు ఎవరికి పట్టు దొరకడంలేదు. ఎమ్మెల్యే సతీశ్ కుమార్ నాయకత్వంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయి. సతీశ్ కుమార్ ప్రతినిత్యం ప్రజల్లో అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం చొరవ తీసుకుంటున్నారనే పేరుంది. అలాగే నియోజకవర్గంలో శాంతియుత వాతావరణం ఉండేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని గడిచిన పదేళ్లలో అన్ని రంగాల్లో హుస్నాబాద్‌ను అభివృద్ధి పథంలో నిలబెట్టారని పలువురు పేర్కొంటున్నారు. కార్యకర్తల బలం ఒకవైపు, లబ్ధిదారుల సంఖ్య మరోవైపు, ఇంకోవైపు ఎమ్మెల్యే మచ్చలేని నాయకత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గెలుపుకు కృషి చేస్తాయని ఇటు పార్టీ వర్గాలు, మరో వైపు ప్రజలు విశ్వసిస్తున్నారు. ఏదీ ఏమైనా హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్నికల సన్నాహక సభ ద్వారా గులాబీలు కొత్త జోష్ నింపడంతో పాటు రాబోయే రోజుల్లో ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతంగా ముందుకు తీసుకుపోవాలని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ భావిస్తున్నారు. నియోజకవర్గానికి మంత్రి హరీశ్‌రావు రానున్న నేపథ్యంలో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం, సంబరం నెలకొంది.

### గులాబీ గర్జన సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

నేడు హుస్నాబాద్‌లో నిర్వహించనున్న గులాబీ గర్జన సభ ఏర్పాట్లను హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ పరిశీలించారు. వర్షం పడిన అంతరాయం ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయనున్నారు. లైటింగ్, సౌండింగ్ ఎలాంటి ఏర్పాట్లలో కూడా లోటు ఉండద్దని ఆ యన సూచించారు.

## గృహలక్ష్మితో ఉన్న గూడు పోతుంది జాగ్రత్త

- మూడు లక్షలతో ఇల్లు సాధ్యమవుతుందా?
- గృహలక్ష్మికి ఆరు లక్షలు కేటాయించాలి
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 12, మనం న్యూస్: గృహలక్ష్మికి దరఖాస్తు చేసుకుంటే ఉన్న గూడు కూడా పోతుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఎద్దేవా చేశారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇమామ్ మాట్లాడుతూ ఇల్లులేని వారికి గృహలక్ష్మి పథకం అందిస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్తుంది తప్ప ఇవ్వడం లేదన్నారు. గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకుంటే మూడు లక్షలతో ఇల్లు నిర్మాణం అవుతుందా అని ప్రశ్నించారు. ఇల్లు పీకి పందిరి వేసినట్లు అన్న చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కేవలం ఎన్నికల స్టంట్ కోసమే గృహలక్ష్మి పథకానికి సీఎం కేసీఆర్ తెర లేపారన్నారు. గృహలక్ష్మికి ఇచ్చే నిధులు రూ. 3 లక్షల నుండి రూ. 6 లక్షలకు పెంచి ఇవ్వాలన్నారు. గృహలక్ష్మితోనైనా తమకు ఇల్లు వస్తుందని ఆశపడే ప్రజలకు ఇబ్బందులు పడడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రభుత్వమే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మాణానికి రూ. 6 లక్షలు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఎన్నో మంచి పథకాలకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గ్యాదరి మధు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయసొద్దీన్, ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రశాద్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రుతుప్రేమపై అవగాహన కలిగి ఉండాలి



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 12, మనం న్యూస్: ఋతుప్రేమపై అపోహలకు తావివ్వకుండా అవగాహన కలిగి ఉండాలని డిపిఓ దేవికా దేవి, పర్యావరణవేత్త డా. శాంతి అన్నారు. ఋతుప్రేమ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి, బూర్గుపల్లి గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు క్లాత్ ప్యాడ్‌లు వాడడం వలన కలిగే అనర్థాల గురించి, కప్స్ వాడడం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండాలని ఎటువంటి అపోహలకు తావివ్వకుండా నిర్భయంగా మెన్సువల్ కప్పులు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రావు, మందపల్లి, బూర్గుపల్లి గ్రామ సర్పంచ్‌తోపాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఐసిడిఎస్ అధికారులు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఆకారపు దేవన్న ఎంపిక

- పలువురి అభినందనలు

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 12. మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన ఆకారపు దేవన్నకు బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు ఎంపిక చేసినట్లు బిఎస్పి అధ్యక్షులు నల్లా రాధాకష్ణ తెలియజేసినట్లు వారు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజనుల కోసం అట్టడుగు పేదల కోసం అహర్నిశలు కషి చేసినటువంటి వ్యక్తులకు ఈ యొక్క అవార్డు అందజేస్తారని ఇటీవల హైదరాబాదులో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకష్ణ పత్రాన్ని అందజేశారని వారు తెలిపారుఅక్టోబర్ 15 న 27 రాష్ట్రాలలోని వెయ్యి మంది డెలిగేట్స్ సభలో కవులు కళాకారులు మేధావులు సామాజిక ఉద్యమాలలో పాల్గొన్న అంబేద్కర్ వాదులు వివిధ శాఖలలో పనిచేసినటువంటి అధికారులు మేధావి వర్గాల సభలో ఈ యొక్క అవార్డును అందజేస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో బీఎస్పీ పార్టీ నుండి ఆది నాయకత్వం అవకాశమిస్తే కచ్చితంగా పోటీ చేస్తానని ఈ నియోజకవర్గంలో గతంలో ప్రజల మధ్య పని చేశానని, ప్రజల కోసం పనిచేస్తానని దళిత నియోజకవర్గం అయినా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రానున్న రోజులలో పని చేస్తానని ఆయన తెలిపారు ఈ అవార్డు వచ్చినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని అవార్డు కోసం నా కోసం వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నాతో పాటు బీఎస్పీ తెలంగాణ అధ్యక్షులు ఎంఎం గౌతం కార్యదర్శి కనుకుంట్ల విజయకుమార్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి జిలకర రవికుమార్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.



**ఆకారపు దేవన్నకు పలువురి అభినందనలు ...**

స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన ఆకారపు దేవన్నకు జాతీయ అవార్డు రావడం సంతోషమని పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఇలాంటి వ్యక్తులు రాజకీయాలలోకి రావడం ఎంతో సంతోషదాయకమన్నారు ప్రజల మధ్య ఉండే నాయకునికి ఎప్పుడు గౌరవప్రదమైన అవార్డులు వస్తాయని అవార్డులతో మరింత ముందుకు వెళ్లాలని వారు ఆకాంక్షించారు.

## శ్రీనివాస్‌కు తెలుగు వెలుగు విశిష్ట కళా రత్న జాతీయ పురస్కారం

వరంగల్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : తెలుగు వెలుగు సాహితీ వేదిక (స్వచ్ఛంద సేవా సంస్థ) నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆఫ్ న్యూ ఢిల్లీ సౌత్ ఇండియా విభాగం తెలు గు భాషా సాహితీ సాంస్కతిక సేవా సంస్థ సౌజన్యంతో తెలుగు భాషా ది నోత్సవం2023 సందర్భంగా మహబూబాబాద్‌కు చెందిన బొల్లు శ్రీనివాస్‌కు చిత్ర కళా రంగం నుండి విశిష్ట కళా రత్న జాతీయ గౌరవ పురస్కారం హైదరాబాద్‌లో ఈ నెల 17న లభించనున్నది. శ్రీనివాస్ కేవలం 10 నిమిషాలలో చూ సిన మనుషుల చిత్రాలు గీయుట లో విశేష ప్రతిభ చూపి నందుకు ఈ సత్కారం లభించినది అని బాధ్యులు తెలిపారు.




## పలు కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : చెన్నారావు పేట మండలం లింగాపురం గ్రామం నుండి కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన పలు కుటుంబాలు మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో చేరినవారిలో వేములపల్లి కుమారస్వామి, వేములపల్లి శివ కష్ణ, వేములపల్లి మనోహర్, వేములపల్లి రవికుమార్, నమిండ్ల యాకయ్య, నమిండ్ల నరస య్య, నమిండ్ల వినోద, మేకల అనిల్, మేకల మొగిలి, మేకల మల్లికాంబ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, ఉప సర్పంచ్, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ భాద్యులు తదతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా లాంగ్ నోట్ బుక్స్ పంపిణీ

- పంపిణీ చేసిన డాక్టర్ అనితా రెడ్డి




బాలసముద్రం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : నేషనల్ క న్జుమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి అద్యక్షతన హన్మకొండ కలెక్టరేట్ సమీపంలోని రెడ్డి సంక్షేమ సంఘం బాలికల అనాధ పిల్లల కాలేజి హాస్టల్ విద్యార్థులకు, లాంగ్ నోట్ బుక్స్, ఉచితముగా డాక్టర్ అనితా రెడ్డి పిల్లలకు అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పేదరికము పిల్లల చదువుకు ఆటంకము కారాదని, వీరికి ఏ ఇబ్బంది కలుగకుండా పుస్తకాలు ఏర్పాటు చేసామని పిల్లలు వినియోగించుకోవాలని చక్కగా చదువుకొని వద్ధిలోకి రావాలని, ఒక లక్ష్యము పెట్టుకొని కష్టపడి చదువుకోవాలని, చదువుని ఎప్పుడూ నిర్లక్ష్యము చేయకూడదని, విద్యతోనే అభివద్ధి సాధ్యం అని, చదువుతో పాటు మంచి నడవడిక తో ఎదగాలని డాక్టర్ అ నితా రెడ్డి పిల్లలకు తెలియచేసారు. అనాధ పిల్లల సేవ విశ్వమా నవ సేవ అని, విద్యా దానం మహాదానం అన్నారు వీరికి ఏ అ వసరమున్నా తోచినమేర సహాయసహకారాలు అందించడానికి తాను ఎప్పుడు సిద్ధమేనని అనితా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి తోపాటు హనుమా రెడ్డి, సునీల్ రెడ్డి, రమేష్ రెడ్డి సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## మేమూ మనసున్న మారాజులమని నిరూపించిన 'ఖాకీ'లు

- అర్ధరాత్రి వేళ గర్భవతిని హాస్పటల్‌కు చేర్చి మానవత్వం చూపిన కేయుసి పోలీసులు



వరంగల్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : అర్ధరాత్రి వేళ గర్భవతిని హాస్పటల్‌కు చేర్చి మేమూ మనసున్న మారాజులమని కేయూసి పోలీసులు మానవత్వాన్ని చాటారు. వివరాల్లోకి వెళితే గత కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోని బందావన్ కాలనీకి చెందిన గర్భవతి మహిళ పురిటి నొప్పులతో అర్ధరాత్రి సుమారు 2.30 సమయంలో తన భర్తతో కలిసి హాస్పటల్ వెళ్ళేందుకు వాహనం కోసం ఎదురు చూస్తుండగా అప్పుడేపె ట్రోలింగ్ నిర్వహిస్తున్న కేయూసి పెట్రోలింగ్ కానిస్టేబుళ్ళు షబ్బీర్, యుగేం దర్, వాసు రోడ్డుపై వాహనము కోసం ఎదురు చూస్తున్న గర్భవతి మ హిళను గమనించి తక్షణమే స్పందించి ఆమెతో పాటు ఆమె భర్తనుపె ట్రోలింగ్ కారులో సదరు గర్భవతి మహిళను సమయానికి హాస్పిటల్‌కు చేర్చిన సంఘటనతో ఖాకీ చొక్క చాటున కరుకు గుండె ఉండదని కారు ణ్యం దాగివుందని వరంగల్ పోలీసులు మరొమారు రుజువు చేశారు. సమయానికి గర్భవతిని హాస్పటల్‌కు చేర్చిన కేయూసి పెట్రోలింగ్ పోలీసులకు సదరు మహిళ కుటుంబ సభ్యులు పోలీసులకు కతజ్ఞతలు తెలపడంతో పాటు గర్భవతిని హాస్పిటల్‌లో చేర్పించడంలో చొరవ చూపిన కే యూసి పెట్రోకార్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ అభినందించారు.

## కరోనా సమయంలో ఆశా వర్కర్లు చేసిన సేవ అంత ఇంతా కాదు

- ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం 18 వేలు ఇవ్వాలి
- కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క



ములుగు, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : తెలం గాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశావర్క ర్లు పని చేస్తున్నారు ఆశా వర్కర్లు కరోనా సమయములో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా గ్రా మాల్లో వాడ వాడలా తిరుగుతూ ప్రజలను చైతన్య వంతులను చేస్తూ ప్రజలకు సేవచేసిన ఆశా వర్కర్లును రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం సబబు కాదని రాష్ట్ర ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తు తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తారన్నారు. వీటితో పాటు గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలకు, ఇతర ప్రజలకు సేవలంది స్తున్నారన్నారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాలను 18 000 వేలు ఫిక్స్‌డ్ వేతనం పెంచాలని, అదే విధంగా ఆశాలకు పీఎఫ్, ఈ ఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నాం అని సీతక్క అన్నారు.

## కల్లుగీత కార్మికుల మహాధర్నాను విజయవంతం చేయండి

- పోస్టర్ ఆవిష్కరణ



కాజీపేట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22 వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా ను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ గీత కార్మికులకు విజ్ఞప్తి చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని హరిత హెల్లో జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్యగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పోస్టర్ ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. తాళ్ల ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం, కాళ్ళు చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుంది. రాష్ట్రంలో రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారు వీరి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ మోకులు ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 2023-24 బడ్జెట్‌లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని, మునుగోడు ఉప ఎన్నికలలో రాష్ట్ర మంత్రి తారక రామారావు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, తదితర 18 డిమాండ్ల పరిష్కారం చేయాలని అన్నారు. 2023 సెప్టెంబర్ 22 న (శుక్రవారం) హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహా. ధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్, రచయిత రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులయ వెంకట నరసయ్య, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లాల గంగాధర్, బుర్ర సుధాకర్, హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు జనగాని బిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులు మాచర్ల సదానందం, జనగాని సాయికుమార్, కోతి సాంబరాజు, రంజిత్, కాజీపేట మండల కేజీ కేస్ అధ్యక్షుడు మోడం రాజేందర్ గౌడ్, దామెర మండల అధ్యక్షుడు బుర్ర కాజీపేట ధర్మసాగర్ మండల గీత కార్మికులు అధికంగా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన చెర్లపాలెం కాంగ్రెస్ నాయకులు

- హనుమాండ్ల ఝాన్సీ సొంత గూటికి చిల్లు



పాలకుర్తి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : పాలకుర్తి నియోజకవర్గంలో టిఆర్ఎస్‌లోకి వలసలు వెల్లువలా వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతూనే ఉన్నారు తాజాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్న హనుమాండ్ల ఝాన్సీ సొంత గ్రామం మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారంతా పాలకుర్తిలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో మంగళవారం గులాబీ కండువాలు కప్పుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందన్నారు ఈ విషయాన్ని గ్రహించిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేకమంది నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్నా వారి సొంత గ్రామం నుంచే అనేకమంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతుండటమే ఎందుకు నిదర్శనం అన్నారు. టిఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్‌ల తోనే భవిష్యత్తు ముడిపడి ఉందని మంత్రి తెలిపారు. బిఆర్ఎస్‌లో చేరిన వాళ్లందరికీ తగిన గుర్తింపు గౌరవం ఇస్తామన్నారు వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బి ఆర్ఎస్ పార్టీ విజయం కోసం పని చేయాలని వారికి సూచించారు. బిఅర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపట్ల ఆకర్షితులమై తాము బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు భవిష్యత్తులో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ విజయానికి పాటు పడతామని వారు ప్రతిజ్ఞ చేశారు. కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లు చేరిన వారిలో చెర్లపాలెం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎద్దు మల్లయ్య, మంచ బిక్షం, గజ్జి యాకయ్య, గాజు ఉప్పలయ్య, ఎద్దు అయిలయ్య, ఎద్దు వెంకన్న, ఎద్దు వెంకన్న (టైగర్), చెవుల వెంకన్న, చెవుల రమేష్, చెవుల సురేష్, మంచ శీను, మంచ రాములు, మంచ వెంకన్న, ఎద్దు కొమురయ్య, జక్కుల రాజమల్లు, ఎద్దుల లింగరాజు, జక్కుల వెంకన్న, గజ్జి నరసయ్య, గజ్జి అరువయ్య, మంచ శ్రీను, సంపెట్ట సూరి, నక్క యాదగిరి, నక్క మహేందర్ తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది

నర్మెట్ట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : మంచి పౌష్టికాహారం తీసుకున్న ప్పుడే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీతా దేవి తెలిపారు. పౌష్టికపోషక వారోత్సవాలలో భాగంగా మండలంలోని హనుమంతపూర్ అంగన్వాడి సెంటర్లో మంగళవారం గర్భిణీ స్త్రీలు బాలింతలు, కిషోర్ బాలికలకు పౌష్టికాహార లోపంతో కలిగే నష్టాలను వివరించారు. పండ్లు ఆకుకూరలు రాగి జావా మునగ ఆకు కిచిడి చిరుధాన్యాల వం టలవంటలవలన కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స ర్పంచ్ పగడాల విజయ నరస య్య, హెల్త్ సూపర్వై జర్ పద్మావతి, ఏఎన్ఎం సునంద, అంగ న్వాడీటీచర్లు మమత, సంధ్యారాణి, సుజాత, రజిత, జయలక్ష్మి, ఆశాలు కవిత పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నుండి పది ముస్లిం మైనార్టీ కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది



ఖానాపురం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ నుండి పది మంది ముస్లిం మైనారిటికి చెందిన కుటుంబాలు మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. వీరికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఖానాపురం మండల కేంద్రానికి చెందిన ముస్లిం కుటుంబాలు మహమ్మద్ రహీం పాష ఆధ్వర్యంలో మెహరున్నిసా, జహీనా, సయ్యద్ హుస్సేన్, సోని, గౌసియా, సర్వర్, చాంద్ పాషా, రహీమ్, ఖాదర్ తదితరులు బిఆర్ఎస్‌లో చేరినారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకట్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్, సొసైటీ డైరెక్టర్ వేములపల్లి సునీత, క్లస్టర్ ఇంచార్జ్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, బిఅర్ఎస్ పార్టీ ఉమెన్ వింగ్ నాయకులు కుందనపెల్లి శైలజ, వేములపల్లి దమయంతి. బొప్పిడి పూర్ణచందర్రావు, నాగార్జున రెడ్డి ఓర్చు రవి, గంగాపురం అనిల్ పాల్గొన్నారు

## పెద్ది స్వప్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నర్సంపేట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : వరంగల్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ ''పెద్ది స్వప్న'' జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొన్నం ప్రభాకర్‌ను సన్మానించిన కొలిపాక సతీష్



స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ ని ట్రైనింగ్ కమిటీ చైర్మన్ గా ఏఐసీసీ పొన్నం ప్రభాకర్ ని ట్రైనింగ్ కమిటీ చైర్మన్గా నియమించడం సంతోషదాయకమన్నారు నియమించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా హుస్నాబాద్‌లో మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరంగల్ పచ్చిమ నియోజక వర్గ ఇంచార్జి కొలిపాక సతీష్ నీలా శ్రవణ్ కలిశారు. ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో కొలిపాక సతీష్ మాట్లాడుతూ ఏఐసిసి కమిటీ పొన్నం ప్రభాకర్‌ను గుర్తించడం సంతోషదాయకమన్నారు పార్లమెంటులో తెలంగాణ కోసం ఆయన చేసిన పోరాటం ఆయన ప్లే కార్డులు పట్టుకొని చాంబర్ ముందు తెలంగాణ జేయంటూ అనేకమార్లు తమ గలాన్ని విప్పాడని అన్నారు. పార్లమెంటులోనే కాదు కరీంనగర్లో కూడా ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన పున్నం ప్రభాకర్ రానున్న ఎన్నికలలో కూడా తప్పకుండా విజయం సాధిస్తాడని అక్కడి ప్రజలు ఆయనను ఆదరిస్తారని సతీష్ అన్నారు. ఈ ప్రాంతంలో కూడా పున్నం ప్రభాకరు గతంలో అనేకసార్లు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి అనేకమంది నాయకులను తయారుచేసిన వ్యక్తి అని కొనియాడారు.

## మైనార్టీలకు రూ.లక్ష సాయం రెండో దశ త్వరలోనే ప్రారంభం

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : తెలంగాణలోని నిరుపేద మైనార్టీలకు రూలక్ష ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంగతి తెలిసిందే. 100 శాతం సబ్సిడీతో ఈ ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తోంది మొదటి దశలో భాగంగా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 19 వ తేదీన 10 వేల మంది మైనార్టీలకు రూలక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది ప్రభుత్వం. ఈ క్రమంలో రెండో దశ ప్రారంభానికి కూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది, రెండో దశకు ప్రభుత్వం ఇప్పటికే రూ 153 కోట్లు కేటాయించింది. ఈ ఆర్థిక సాయం పంపిణీనికి ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో మైనార్టీలకు రెండో దశ ఆర్థిక సాయం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 120 మంది లబ్దిదారులను ఎంపిక చేసి ఆర్థిక సాయం అందిస్తున్నారు. తొలి దశలో 10 వేల మంది లక్ష రూపాయాల చొప్పున రూ 100 కోట్లు పంపిణీ చేశారు.

## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఆరూరి



వరంగల్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : విదేశీ పర్యటన ముగించుకొని తెలంగాణకు తిరిగి వచ్చిన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) కార్య నిర్వాహక అద్యక్షులు, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి వర్యులు కెటిఆర్‌ని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వక పోతే వచ్చే ఎన్నికల్లో తమ ప్రతాపం చూపిస్తాం

- ఎరుకల సంఘం



ఎల్బీనగర్, సెప్టెంబర్ 12. (మనం న్యూస్) : యల్ బి నగర్‌లో ఉన్న ఎరుకల కులస్తులకు అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో తమ కులస్తుల ప్రతాపం చూపిస్తామని ఎరుకల సంఘం అధ్యక్షుడు జగన్నాథం గంగయ్య ప్రభుత్వంను హెచ్చరించారు. గత రెండు వారాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం నాగోల్ డివిజన్ పరిధిలోని నాంచారమ్మ బస్తీలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద చేస్తున్న నిరసన దీక్ష గంగయ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్నది. మంగళవారం ఎరుకల కుల వృత్తిలో ఉన్న వస్తువులతో నిరసన తెలియజేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ తాము శాంతి యుతంగా నిరసన దీక్ష చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవడం, ఎరుకల కులస్తులు అందరూ డబ్బు ఉన్న వారు అని భ్రమ పడి పేదల పొట్ట కొట్టడం సరికాదన్నారు. తమకు అక్కడే మిగిలి ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఇచ్చేదాక తమ ఉద్యమం ఆగదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాపమ్మ, అంజి, విజయ్, నాగమ్మ ,కుమారి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ వింగ్ మాజీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



ఎల్బీనగర్, సెప్టెంబర్ 12. (మనం న్యూస్) : మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ బిఆర్ఎస్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యాం సుందర్ గుప్త జన్మదిన వేడుకలు ఎన్టీఆర్ నగర్‌లోని ఉర్దూ మీడియం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. శ్యాం సుందర్ గుప్తా తన సొంత నీధులతో స్కూల్ లో చదువుతున్న విద్యార్థులందరికి టై, బెల్ట్, ఐడెంటి కార్డు లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మధ్య తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులకు ఏ అవసరం వున్నా తాను అండగా ఉంటానని మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ఇకనుండి బహుమతులు ఇస్తానని తెలిపారు. రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్కే మహమ్మద్ అధ్వర్యంలో లో శ్యాంసుందర్ జన్మదిన వేడుకలు సందర్భంగా విద్యార్థులకు పండ్లు, నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాచారి, దుబ్బాక శేఖర్, సోమేశ్వర రావు, రఫిక్ బాబా,సలీం, అఫ్సర్, రహీం, ఇస్మాయిల్, అఫ్జల్, అలలిలుద్దిన్ పటేల్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి రూ.25,000 విరాళం



ఎల్బీనగర్, సెప్టెంబర్ 12. (మనం న్యూస్) : మహేశ్వరం నియోజకవర్గ రామకృష్ణాపురం డివిజన్, ఎన్టీఆర్ నగర్ ఫేజ్ –2 లో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయా నిర్మాణానికి రూ. 25,000 విరాళాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు చెక్ ను అందచేశారు. ఈ సందర్భంగా గా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, హరి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల ధర్నా



పరిగి, సెప్టెంబర్ 12. మనం న్యూస్ ; వికారాబాద్ జిల్లా పరిధిలో అనేక ప్రాంతాల్లో అంగన్వాడీలు తమను పర్మినెంట్ చేయాలని సమ్మెకు నడుము బిగించారు అంగన్వాడీ టీచర్స్ పరిగి ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ 26వేలకు పెంచాలని పదవి విరమణ బెనిఫిట్స్ రూ 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# గెలుపే లక్ష్యంగా దూసుకుపోవాలి

- కమిటీలు వేసి ప్రజల్లో ఉండండి
- కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను ప్రజలకు తెలపండి
- సోనియా గాంధీ సమావేశానికి భారీ సంఖ్యలో పాల్గొనండి
- కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి అల్లం ప్రభు పాటిల్



తాండూరు, సెప్టెంబర్ 12, మనం న్యూస్; గెలుపే లక్ష్యంగా ముందుకు దూసుకుపోవాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ అల్లం ప్రభు పాటిల్ పిలుపునిచ్చారు. తాండూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ హబీబ్‌లాలా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి అల్లం ప్రభు పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు కార్యకర్తలతో చర్చించారు. ఈనెల 17వ తేదీన తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేసేందుకు తాండూర్ నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు. సోనియాగాంధీ అధ్యక్షతన రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు బూతు స్థాయిలో పనిచేసే కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను ప్రజల్లో చర్చలు జరిగే విధంగా ప్రతి ఒక్కరూ శ్రమించాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా పార్టీ అధిష్టానం ఇచ్చే ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ తాండూరులో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తల బలం చూసి ప్రతిపక్షాలు గడప దాటి బయటికి రావద్దని, కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్స్‌ని హెల్పర్స్‌ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సిడిపిఓ సూపర్వైజర్ల వేధింపులు అరికట్టాలని సిఐటియు డిమాండ్




తాండూరు, సెప్టెంబర్ 12. మనం న్యూస్; తాండూరు పట్టణంలో ఆర్డిఓ కార్యాలయం దగ్గర ! అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె 2 వా రోజు కొనసాగింపు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుల కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, హెల్ప ర్స్, మినీ టీచర్స్ సెంటర్స్ బంద్ చేసి తమ హక్కుల సాధన కోసం నిరవధిక సమ్మె ప్అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000/- చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్కు 10 లక్షలు, హెల్పర్‌కు 5 లక్షలు ఇవ్వాలని, చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడిల పై అధికారులు అనేక రకాల వేధింపులు ఆపాలని అన్నారు. భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందని, అధికారులు మాట్లాడుతూ మన పక్కనే ఉన్న తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని అన్నారు. 2018 అక్టోబర్లో కేంద్రం పెంచిన వేతనాన్ని టీచర్లకు 1500, హెల్పర్‌లకు 750, మినీ టీచర్లకు 1250 రాష్ట్రప్రభుత్వం ఏరియాస్‌తో సహా చెల్లించాలని సిడిపి ఓ వేధింపుల అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టార్ లీడర్స్ జయంతి బేబీ శశికళ రాజేశ్వరి శోభ సుధారాణి అంజమ్మ నరసమ్మ బాలమణి వినోద వసంత వాణి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు

## మండల పార్టీ అధ్యక్షుడిగా న్యాయం చేస్తా


- అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను
- కాంగ్రెస్ కుటుంబాన్ని ముందుండి నడిపిస్తా



యాలాల, సెప్టెంబర్ 12, మనం న్యూస్‌యాలాల మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించిన కాంగ్రెస్ అధిష్టాన నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పదవికి పూర్తి న్యాయం చేస్తానని మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మండల కాంగ్రెస్ కుటుంబ సభ్యులను అందర్నీ కలుపుకుంటూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు మండల పరంగా పార్టీని బలోపేతం చేస్తున్నానన్నారు. తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్కు ఎక్కువ ఓటు బ్యాంకు ఉందన్నారు. యాలాల మండలంలో కాంగ్రెస్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉండడం వల్ల రాబోయే ఎన్నికల్లో యాలాల మండలం కాంగ్రెస్ అభ్యర్థికి ఎక్కువ మెజార్టీ ఇవ్వడంలో ప్రధాన పాత్ర పోషించనుందన్నారు. మండల పార్టీ బలోపేతానికి అనునిత్యం కార్యకర్తలతో చర్చిస్తూ ముందుకు వెళుతున్నానన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు బాటలు వేయాలన్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకును ఎవరు కూడా మార్చలేరన్నారు. బిఆర్ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్దేనని అన్నారు. తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడే సమయం అతి దగ్గరలో ఉందన్నారు. కాంగ్రెస్ గెలుపుకు భయపడి ఇతర పార్టీలు తోక ముడుచుకొని కూర్చున్నాయన్నారు. ఇతర పార్టీలకు దమ్ముంటే కాంగ్రెస్ తో ఢీకొనే సత్తా ఉంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామన్నారు.

## బషీరాబాద్‌కు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఉత్తర్వులు జారీ

- నెరవేరిన దశాబ్దాల కలఫలించిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రయత్నం



బషీరాబాద్, సెప్టెంబర్ 12. మనం న్యూస్ : తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలంకు ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంజూరు చేశారు. ఈ మేరకు విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. బషీరాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలని అక్కడి ప్రజలు దశాబ్దాలుగా పాలకులను విజ్ఞప్తి చేస్తున్నారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో విద్యాశాఖ బషీరాబాద్ కు ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయంపై బషీరాబాద్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.తాండూరుకు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న బషీరాబాద్ మండలం కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉంటుంది. తాండూరును విద్యారంగంలో ముందుంచేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బషీరాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించి విజయం సాధించారు. ప్రస్తుతం బషీరాబాద్ మండలంలోని 40 గ్రామాలకు చెందిన విద్యా ర్థులు ఇంటర్ చదువుకునేందుకు పాతిక కిలోమీటర్ల దూరంలోని తాండూరుకు వస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థులకు స్థానికంగానే ప్రభుత్వ జూనియర్ కాలేజీ అందుబాటులోకి రానుంది. అడిగిన వెంటనే బషీరాబాద్ కు ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంజూరు కు సహకరించిన విద్యాశాఖ మంత్రి సబితారెడ్డికి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## బషీరాబాద్‌కి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మంజురుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి (రాజుపటేల్)

బషీరాబాద్, సెప్టెంబర్ 12. మనం న్యూస్: బషీరాబాద్ మండలం వెనుకబడిన ప్రాంతం కర్ణాటక లాస్ట్ బార్డర్లు లో ఉంది మండలానికి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మంజూరు చేయించినందుకు తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో 36 గ్రామపంచాయతీలు ఉన్నాయి ఈ మండలంలో ప్రభుత్వ కాలేజీ లేక తాండూర్ 36 కిలోమీటర్ వెళ్లి చదువుకోలేక ఆడపిల్లలను పంపలేక చదువు మధ్యలో ఆపేయడం జరుగుతుందని, మరియు మధ్యతరగతి కుటుంబాల్లో పదవ తరగ తి వరకు చదువుకొని మధ్యలోనే చదువు ఆపడం జరుగుతుంది అని ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి తెలియజేయడంతో వెంటనే వారు ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి బషీరాబాద్ వెనుకబడిన ప్రాంతం కాబట్టి జూనియర్ కాలేజీ మంజూరు చేయాలని అడిగారు అడిగిన వెంటనే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డికి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి, బషీరాబాద్ మండల తరపు నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.



## అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె

కోస్గి, సెప్టెంబర్ 12. (మనం న్యూస్) : నారాయణపేట జిల్లా కోస్గి మండల పరిధిలోని వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు మండల కార్యాలయం ముందు వారి డిమాండ్లను తెలుపుతూ సమ్మె కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ కనీస వేతనం రూ 26వేలకు పెంచాలని పదవి విరమణ బెనిఫిట్స్ రూ 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు



## రుణమాఫీ జాబితాను పరిశీలిస్తున్న రైతులు



కోడంగల్, సెప్టెంబర్ 12. మనం న్యూస్; తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రైతు రుణమాఫీ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా మంగళవారం రోజు కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండల ఎస్‌బిఐ బ్యాంకు ఎఫ్ఎస్ఓ శ్రీనివాస్ నాందార్ పూర్ గ్రామానికి వెళ్లి, రైతు రుణమాఫీ జాబితా గ్రామస్థులకు అందించారు. గ్రామంలో ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగింది,అందులో తమ పేరు ఉందో లేదో చూసుకున్నారు. ఎంతమందికి ఎంత మాఫీ జరిగింది, మిగిలిన బకాయిలు వంటి అంశాలను జాబితాలో గ్రామస్తులు తెలుసుకున్నారు. దాంతోపాటు మొండిబకాయిల జాబితా కూడా గ్రాస్థులు చూసుకున్నారు

## పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి




కోస్గి, సెప్టెంబర్ 12. మనం న్యూస్ ; పండుగలు శాంతి యుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సిఐ జనార్ధన్ అన్నారు. మంగళవారం కోస్గి పోలీస్ స్టేషన్‌లో హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ నెల 18 నుండి గణేష్ నవరాత్రులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు .మండపాల నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించాలని ,తగిన భద్రత కల్పిస్తామని చెప్పారు. మిలాద్ ఉన్ నబి శాంతియుతంగా నిర్వహించాలని అన్నారు.

## బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామపంచాయతీలో ప్లాంటేషన్

- సందర్శించిన డిఆర్ డి,ఓ కృష్ణన్



బషీరాబాద్, సెప్టెంబర్ 12. మనం: న్యూస్ బషీరాబాద్ మండలంలో మంగళవారం రోజు అవెన్యూ (రోడ్ సైడ్) ప్లాంటేషన్ మొక్కలను వికారాబాద్ జిల్లా డిఆర్డిఓ కృష్ణన్ కాశీంపూర్ గొట్టిగ ఖుర్దు కొర్విచెడ్ గని వివిధ గ్రామ పంచాయతీల్లో రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ ఎనర్జీ ఎస్ అధికారులు శారద నర్సిరెడ్డి వివిధ గ్రామ పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలను పరిశీలించిన జితేందర్‌రెడ్డి



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): ప్రజా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత తీసుకువచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన రేషన్ కార్డుల ఈకెవైసీ నమోదు ప్రక్రియలో భాగంగా జిల్లా పౌర సరఫరాల అధికారి ఎస్.జితేందర్ రెడ్డి జిల్లాలోని రేషన్ దుకాణాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా రేషన్ కార్డులో పేరు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఈకెవైసి సమాచారాన్ని విధిగా డీలర్ల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. కార్డు దారుల సమాచారం ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. డీలర్లు తమ పరిధిలోని కార్డుదారులందరి ఈకెవైసీ సమాచారాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని, సరుకులు తీసుకునేందుకు వచ్చిన వారికి అవగాహన కల్పించి కుటుంబ సభ్యులంతా నమోదు చేసుకొనేలా చొరవ చూపాలని జితేందర్‌రెడ్డి సూచించారు.

## యాదవ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణ యాదవ యువజన సంఘం నూతన కమిటీ ని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిర్యాల భాస్కర్ యాదవ్, రాష్ట్ర నాయకులు బండ నరసయ్య యాదవ్, జిల్లా గౌరవ అధ్యక్షులు జేగాని మల్లేశం యాదవ్ ల ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ యాదవ యువజన సంఘం అధ్యక్షులుగా సలంద్రి వేణుగోపాల్ యాదవ్, గౌరవాధ్యక్షులుగా బోనాల రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గుగ్గిల సాయికిరణ్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా పవన్ కళ్యాణ్, నవీన్, కార్యవర్గ సభ్యులుగా అజయ్, నాగరాజు, సాయికిరణ్, కొమురయ్య, శ్రీధర్, ప్రశాంత్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు బొబ్బల మల్లేష్ యాదవ్, ఎలుక వెంకన్న యాదవ్, మాజీ యూత్ అధ్యక్షుడు అలవాల శ్రీనివాస్ యాదవ్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

- భారీగా తరలి వచ్చిన భక్తులు



చిగురుమామిడి, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): కోరిన కోరికలు తీరుస్తూ, కొంగుబంగారంగా వెలుగొందుతున్న శ్రీ స్వయంభూ పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో శ్రావణమాసం చివరి మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉమేష్ స్వామి ఆధ్వర్యంలో అర్చకులు శ్రీహనుమత్ మన్యసూక్త పూజా హోమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి గంగుల



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): నగరంలోని 34వ డివిజన్ ముకరంపుర షాలీమార్ ఫంక్షన్ హాల్ సమీపంలో చేపట్టనున్న ఎస్‌డబ్ల్యుజి పైపులైన్, సిసి రోడ్ల నిర్మాణ పనులను రాష్ట్ర పౌరసరఫరాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్ షఖీరా అంజుమ్‌లతో కలిసి మంగళవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం 50 వ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ బైపాస్ రోడ్డు హనుమాన్ నగర్ ప్రాంతంలో ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద స్వాగత తోరణ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికతోనే ప్రశాంతంగా ఎన్నికలు

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- రామగుండం సిపి రెమా రాజేశ్వరి ఐపిఎస్




గోదావరిఖని, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): రానున్న ఎన్నికలకు ముందస్తు ప్రణాళికతోనే ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, దానికి అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్ అన్నారు. మంగళవారం రానున్న సాధారణ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి అవగాహన కల్పించేందుకు రామగుండం కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులకు ఎన్నికల శిక్షణ సమావేశాన్ని రామగుండం సిపి కమిషనరేట్ కార్యలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే ఎన్నికల నియమావళి అందుబాటులోకి వస్తుందని, అధికారులంతా ఎన్నికల నియమావళికి లోబడి పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. మొదటిసారి ఎన్నికల డ్యూటీ చేస్తున్న అధికారులు మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ లో గల అంశాలపై, ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, సిబ్బంది మోహరింపు, కేంద్ర బలగాలతో సమన్వయం తదితర అన్ని అంశాలపై పోలీసు అధికారులకు స్పష్టత ఉండాలన్నారు. దానికి అనుగుణంగా పోలీసు అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.ప్రతి ఎన్నికల్లో కొత్త సవాళ్లు ఎదురవుతాయని, ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు.సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి శాంతి భద్రతను పర్యవేక్షించాలన్నారు., ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు చేపట్టవలసిన ప్రత్యేక చర్యలు, ప్రత్యేక బందోబస్తు పై సూచనలు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, గత ఎన్నికల్లో అమలు చేసిన గుడ్ ప్రాక్టీస్ ను అమలు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ముందే ఈ విధంగా అయినా ప్రణాళిక సిద్ధం చేసుకోవడం వల్ల ఎన్నికల నిర్వహణ మరింత సులభతరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఉత్తమ విధానాలు, పారదర్శకత పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. గత ఎన్నికల సంబంధిత నేరాల చరిత్ర ఉన్నవారు, రౌడీషీటర్లు, ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే వారి జాబితా సిద్ధం చేసుకోవాలని, కౌన్సిలింగ్ నిర్వహించి వారిని సంబంధితఅధికారుల ముందు బైండోవర్ చేయాలన్నారు.ఎన్నికల సమయంలో జైలు నుండి బయటకు వచ్చిన వారి వివరాలు సేకరించాలని, ట్రబుల్ మంగర్స్ పై నిఘా ఉంచి వారిని పోలీస్ స్టేషన్ లకు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు.ఎన్నికల సమయంలో నగదు, మద్యం అక్రమ రవాణా, అనుమానిత వాహనాల తనిఖీ, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ తదితర భద్రతా సంబంధిత అంశాలను వివరించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గేక్వాడ్ ఐపిఎస్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్ ఐపిఎస్, ఏఆర్ అడిషనల్ డీసీపీ రియాజ్ ఉల్ హక్, రెండు జిల్లాలకు సంబంధించిన ఏసీపీలు సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## గృహిణి యొక్క గొప్పతనాన్ని వివరించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

- మండలాన్ని టెంపుల్‌సిటీగా మారుస్తా
- మార్పుకోసం ఒక అవకాశం ఇవ్వండి
- ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి



ఇల్లందకుంట, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ కార్య క్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ గృహిణి యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, ఆరోగ్య మహిళ లాంటి గొప్ప పథకాన్ని ప్రారంభించడం సంతోషకర మని ముఖ్యమంత్రి కెసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. డయాగ్నస్టిక్ సెంటర్‌లలో ప్రతి మంగళ వారం మహిళలకు ఉచితంగా పరీక్షలు చేస్తారని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్యకేంద్రం వర్షాకాలంలో నీటితో నిండిపోతుందని, నూతన భవనాన్ని నిర్మించ డానికి కృషి చేస్తానని, మాటల మనిషిని కాదు చేసిచూపిస్తానని స్పష్టం చేశారు. ప్రతి మహిళ ఒక శక్తిగా తయారుకావా లని ఆరోగ్యంగా ఉంటేనే అలా తయారువుతారని అన్నారు. మహిళల యొక్క కష్టాన్ని స్వయంగా అనుభవించాలని, ఇల్లాలు ఒకరోజు ఇంటి వద్ద లేకుంటే ఎంత కష్టం ఉంటుందో చూశానని అన్నారు. ప్రతి మహిళా కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని, మండలాన్ని టెంపుల్‌సిటీగా డిక్లేర్ చేస్తా. మినీ యాదరిగుట్ట టెంపుల్‌గా నిర్మాణం చేస్తా, 20నుంచి 25 కోట్లతో ఆలయ అభివృద్ధి చేస్తానని, టూరిస్ట్ స్పాట్‌గా రిజర్వాయర్ తీర్చిదిద్దాను, మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మార్వో, ఎంపి డీఓ, పోలీస్‌స్టేషన్ నూతన భవనాలను నిర్మిస్తానని, గౌడ్స్ కోసం రిసార్ట్ ఏర్పాటు చేస్తానని ,కొత్త సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడుతామని ఒక్క అవ కాశం ఇవ్వండి మార్పుకోసం ఆలోచన చేయండి.. అభివృద్ధి అంటే ఎం టో చూపిస్తా అని అన్నారు. మూడోసారి ముఖ్యమంత్రి కెసీఆర్ అవుతా డు అని అన్నారు. ప్రతిపక్షాలు సైతం కెసీఆర్ అభివృద్ధిని ఎవరు చేయలే దని అంగీకరించారని అన్నారు. ఏ రాష్ట్రంలో సైతం కెసీఆర్ చేసినట్లు అభివృద్ధి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్, సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ దంసాని విజయకుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొంరెల్లి, వివిధ గ్రామాల సర్పంచులు దిలీప్‌రెడ్డి, రాజు, మొగిలి, తిరుపతిరెడ్డి, సదానందం, నాగయ్య, మహేందర్, రాంమల్లయ్య, ఎంపీటీసీలు సంజీవరెడ్డి, ఐలయ్య, ఓదెలు, చిన్నరాయుడు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ చందు, మెడికల్ ఆఫీసర్ తులసీదాస్, డాక్టర్ ఖుద్దుసియా, హెల్త్ ఎడ్యుకేటర్‌లు పంజాల ప్రతాప్, మోహన్‌రెడ్డి, సిహెచ్‌ఓ శ్యామల, హెల్త్ అసిస్టెంట్లు వోల్లాల దామోదర్, రవీందర్, అజీజ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌టీ లు సంజీవ్, ఈశ్వరమ్మ, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు, యువనాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ కార్యాలయాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): జిలా కేంద్రంలో ఏర్పాటు చేసిన పంచాయితి రాజ్ ఇంజనీర్ శాఖ నూతన విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే అగ్రగామిగా నిలపడం కోసం పారదర్శకమైన సుపరిపాలన తెలంగాణ ప్రజలకు అందించే దిశగా కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పని చేస్తేనే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మంత్రి కెటిఆర్ మార్గదర్శనంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. భూమి చుట్టూ అల్లుకున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ధరణిని తెచ్చిందన్నారు. ధరణితో భూ లావాదేవీలు సులభంగా, వేగంగా చేయడంతో పాటు పారదర్శక, ట్యాంపరింగ్ కు అవకాశం లేని రికార్డుల నిర్వహణ ఉంటుందన్నారు. తొమ్మిది మండలాలను 13 మండలాలుగా పునర్వ్యవస్థీకరణ చేసుకోవడంతోపాటు కొత్తగా వేములవాడను కూడా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు అనేక విధాలుగా మేలు జరిగిందని అరుణ తెలిపారు. అలాగే వ్యవసాయ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖలు కూడా చేపట్టిన సంస్కరణల వల్ల మంచి స్పందన లభించిందన్నారు. కొత్త పంచాయతీరాజ్ చట్టం ద్వారా విధులు బాధ్యతలతో పాటు జవాబుతారీ తనం కూడా పెరిగిందని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన 56 గ్రామపంచాయతీల వల్ల ప్రజాప్రతినిధుల సంఖ్య పెరగడంతో పాటు ఆ మేరకు సేవలు పెరిగాయన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలెక్టర్‌ను కలిసే పరిస్థితి చాలా చాలా తక్కువ కలిగేదని 56 మండలాలున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మండలాలకు, గ్రామాలకు కలెక్టర్ రావాలంటే మూడు, నాలుగు నెలలు పట్టేదని, ఇప్పుడు చిన్న జిల్లా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్‌ను నేరుగా కలిసి సమస్యను పరిష్కరించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, ఎంపిపిలు చంద్రయ్య గౌడ్, మానస రాజు, జడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, సెస్ డైరెక్టర్ నారాయణ రావు, జిల్లా పంచాయితి రాజ్ ఇంజనీర్ అధికారి సూర్య ప్రకాష్, డిప్యూటీ ఇఇ మునిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్త శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



చిగురుమామిడి, సెప్టెంబర్ 12, (మనం న్యూస్) : బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలోమంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పెద్ద ఎత్తున పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న కొత్త శ్రీనివాస్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత ఎదవులు చేపట్టి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత రెడ్డి,రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, యువ న్యాయవాది, పార్టీ ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కల్వల రాజేశ్వర్ రెడ్డి,ముక్కెర సదానందం, చెప్యాల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు అనుమాండ్ల సత్యనారాయణ, విద్యార్థి విభాగం అధ్యక్షులు బోయిని మనోజ్, రామంచ ఉపసర్పంచ్ కిషన్ రెడ్డి, సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షులు జక్కుల రవీందర్, సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరం మతం ప్రసాద్,సంపత్ రెడ్డి, పీచు జనార్దన్ రెడ్డి పిల్లి వేణు, గీట్ల తిరుపతి రెడ్డి,నాయకులు సందీప్ రెడ్డి,రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటలో సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన



జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 12: (మనం న్యూస్): డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఆర్థిక సహాయంతో కేశవపూర్‌ఎఫ్ఎఫ్‌సిఎల్ వారి సహకారంతో గంద్రపల్లిలోమంగళవారం ప్రాజెక్టు ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిసిఐ ప్రతినిధి మోహన్ రాకేష్ మాట్లాడుతూ పత్తి పంటలో వచ్చే గులాబీ రంగు పురుగు గురించి రైతులకు వివరించారు. పత్తి పంటలో ఎకరానికి ఆరు లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవా లని, వేప నూనె పిచికారి చేసుకోవాలని తెలిపారు. వేసేవి లోదుక్కులు దున్నుకొని పత్తి చేను చుట్టూ కంది వేసుకోవాలని అన్నారు. పత్తిలో అంతర పంటలు వేసుకోవాలని సూచించారు. అలాగే క్రిమిట్ పేస్టు ఎకరానికి ఒకటి పెట్టుకోవాలని తెలిపారు. అకాల వర్షం వల్ల పత్తిలో పూత రాలిపోవడం జరుగుతే సూక్ష్మ పోషకాలు ఉన్న మందులు పిచికారి చేయాలని పత్తిలో నీరు నిల్వ ఉండకుండా చిన్నచిన్న కాలువలు తీసుకోవాలని సూచించారు. పత్తి ఏరేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు పిచికారి చేసేటప్పుడు ఆప్రాన్ మాస్క్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సహాయకుడు కే అనిల్ గ్రామ రైతులు గ్రామ సర్పంచ్ పద్మ సమ్మారావు గ్రామ కారో బార్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్




శంకరపట్నం, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగ్యస్థానం కావాలని అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ అన్నారు. శంకరపట్నం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మానకొండూరు శాసనస భ్యులు రసమయి బాలకిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అన్నారు. గ్రామాల అభివృద్ధిపై చర్చించిన అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఉమ్మెత్తల సరోజన, తహసిల్దార్ జోగినపల్లి అనుపమ, ఎంపీడీవో శ్రీ వాణి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్వర్యంలో మధుమేహ పరీక్షలు



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): పట్టణం లోని ఠాగూర్ స్టేడియంలో రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ అధ్య క్షులు వేముల వెంకటేశం,డిస్టిక్ అడిషనల్ సెక్రెటరీ పిఎస్టి ఫోరం మోరే భద్రేశం అధ్వర్యంలో సుమారు 55 మందికి బిపి, మధు మేహ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామకృ ష్ణాపూర్ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గాజుల రాజేష్ కన్నా, కోశాధికారి ఏముల దేవేందర్ రెడ్డి, జెడ్సి ఆడెపు తిరుపతి, ల క్ష్మారెడ్డి, గంగాధర్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్ష నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్



మహబూబాబాద్, సెప్టెంబర్ 12, (మనం ప్రతినిధి): ఈ నెల 15న టెంత్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష -2023 నిర్వహణ తీరుపై సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. విద్యాశాఖ అధికారులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేలా విద్యార్థులకు సూచనలు ఇవ్వాలని, హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేసి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు .పోలీస్ శాఖ అధికారులు బందోబస్తు ఏర్పాట్లు చూడాలని మున్సిపాలిటీ అధికారులు పారిశుధ్యం మరుగుదొడ్ల నిర్వహణ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. వైద్య శాఖ అధికారులు ప్రతి పరీక్ష కేంద్రంలో డాక్టరు ఉండే విధంగా చర్య తీసుకోవాలని శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల నిర్వహణకు నాలుగు రూట్లను ఏర్పాటు చేయడం అధికారులకు విధులు కేటాయించామని, సంబంధిత అధికారులకు వాహనాలను సమకూర్చాలని ఆర్టిఏ అధికారుల్ని ఆదేశించారు. పరీక్షలు రాసే విద్యార్థులు కూడా సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరుతూ ముందుగా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని సందేహాలు ఉంటే విద్యాశాఖ అధికారుల హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ అదనపు ఎస్పీ చెన్నయ్య ఆర్డిఓ అలివేలు నోడల్ అధికారులు సూర్యనారాయణ సుధాకర్ డి ఈ ఓ రామారావు ఆర్టిఏ వెంకన్న, జిల్లా వైద్య శాఖ అధికారి అంబరీష విద్యుత్ శాఖ అధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ధనియాకుల రామారావు



గార్ల, సెప్టెంబర్ 12 , (మనం న్యూస్): గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవసారి తనను ఎన్నుకున్న ట్లు ధనియాకుల రామారావు మంగళవారం ఓ ప్రకటన ద్వా రా తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర వ్యాప్త మండల అద్యక్షుల సమావేశంలో ధనియాకుల రామారావును గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షులుగా రెన్యూవల్ చేసినట్లు జిల్లా నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రామారావును గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకు లు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ తన ఎన్నికకు సహాయ సహకారాలు అందించిన జి ల్లా అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డికి గార్ల మండల కాంగ్రెస్ నాయకు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నిక లలో ఇల్లందు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరితో కలసి కృషిచేస్తానని ఆ యన తెలిపారు.

## రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం



తొర్రూరు, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు పద్మశాలి టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్‌లో ఘనంగా సన్మానం చేశారు. దేవరుప్పుల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న రాపోలు ప్రభాకర్ రాష్ట్రస్థాయి, వేముల శ్రీనివాస్ జిల్లాస్థాయి అవార్డు పొందడంతో తొర్రూరు మండల పిటీడబ్ల్యూఏ, వాకర్స్ అసోసియేషన్, తొర్రూరు మండల పద్మశాలి సంఘము, పోపా, యువజన, మహిళ పట్టణ సంఘాలు, బాల్యమిత్రులు, బంధువులు, తొర్రూరు,రాయపర్తి ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభాకర్ బాల్యం నుండి కష్టపడి చదివి అంచలంచలుగా ఎదుగుతూ ఈ స్థాయికి చేరుకున్నారని కొనియాడారు. ఉన్నత విద్యావంతుడు విద్యార్థులకు సమాజానికి ఆదర్శప్రాయమని, రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు రావడం పద్మశాలి సమాజానికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి, శ్రీనివాస్,శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ఉమేష్, వెంకటేశ్వర్లు,ఉష,కస్తూరి పులెందర్,కూరపాటి సోమయ్య, కందగట్ల సోమశేఖర్, గడ్డం ఈశ్వర్, రమేష్, రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 20న తొర్రూర్‌లో జాబ్ మేళా

తొర్రూరు, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): తొర్రూరులో ఈనెల 20వ తేదీన జాబ్ మెగా మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడించారు. పెద్దవంగర మండలం లోని పలు తండాల్లో తండా బాట నిర్వహిస్తున్న సందర్భంగా మంత్రి ఈ విషయం తెలిపారు. ఈ మధ్యకాలంలో ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో, ప్రభుత్వ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న వారితో పాటు వివిధ అర్హతలు ఉన్న వాళ్ళందరికి ఈ జాబ్ మేళాలో ఉద్యోగ, ఉపాది అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

## అంగన్‌వాడీ టీచర్లను వెంటనే పర్మినెంట్ చేయాలి



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : అంగన్వాడీ టీచర్లు భీమదేవరపల్లి మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొని వారికి మద్దతు ఇచ్చిన పైడిపల్లి పద్వీరాజ్ గౌడ్ భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు జేజమ్మని సమస్యలు అడిగి తెలుసుకొని అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ చేస్తా అని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం పసి పిల్లలకు రావలసిన నిధులను మళ్లించి అంగన్వాడి కేంద్రాలు కనీసం బిల్డింగ్ లేకపోవడం వారికి ఫుడ్ మెటీరియల్స్ కూడా లేకపోవడం, అంగన్వాడీ టీచర్లకు జీతాలను పెంచి ఆయాలకు కూడా జీతాలు పెంచి మానవత్వం చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ ప్రాసెస్‌తో అంగన్వాడి టీచర్ల ను ఇబ్బంది పెడుతూ ఒక గ్రామం నుంచి ఇంకో గ్రామానికి పోవడం కూడా ఇబ్బంది పడుతున్నారు. ఒక ఏజ్ లిమిట్ లేదు, జీతాలు కూడా ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. ప్రతి ఒక్కరికి 10 లక్షల హెల్త్ కార్డును కేటాయించాలి ఒక్కొక్కరికి 20 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలి, గ్రామ సర్పంచ్‌ల ఎంపీపీ, జడ్పీటీసీ ల పెత్తనం ఉండనివ్వకుండా వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని రాబోయే రోజులల్లో అంగన్వాడి టీచర్లకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి ఉప్పుల కుమార్ స్వామి, బొల్లంపెల్లి శ్యామ్, బండారి కర్ణాకర్, మోలుగు సంపత్, పత్తిపెల్లి సాయి పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

- అంగన్‌వాడీల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు



గార్ల, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని జెఏసి పిలుపులో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో చేపట్టిన 2వ రోజు నిరవధిక సమ్మెకు మంగళవారంనాడు గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతన చట్టం అమలు చేసి, ఉద్యోగ భద్రతను కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద పది లక్షలు, ప్రమాద భీమా క్రింద ఐదు లక్షల రూపాయలు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రతను కల్పిస్తామని ప్రభుత్వం 2014లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పిందని, 2023 ఆగస్టులో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తక్షణమే అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని యేడల సమ్మె చేస్తున్న అంగన్వాడీల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. సంఘిబావం తెలిపిన వారిలో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, కాంగ్రెస్ నాయకులు జి.వెంకటరెడ్డి, బి.నాగేశ్వరరావు, యం.రాము గౌడ్, జె.శ్రీనివాస్,జి.శ్రీను, బి.హతిరాం తదితరులు ఉన్నారు. సమ్మెలో పాల్గొన్న వారిలో యూనియన్ జిల్లా, మండల నాయకులు నీలా దేవి, టి.పద్మ, కె.వసంత, సుజాత, బి.కృష్ణ కుమారి,విక్టోరియా, ఎమ్మల్యా తదితరులు ఉన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మె
- అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు సిఐటియు, ఎఐటియుసి ల మద్దతు



దంతాలపల్లి, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేసి కనీస వేతన చట్టం అమలు చేయాలని దంతాలపల్లి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (సిఐటియు, ఎఐటియుసి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె కు సిఐటియు సంఘము జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్,దుండి వీరన్న,అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ పాల్గొని సంఘీభావం తెలిపారు. దేశంలో ఐసిడిఎస్‌లు ప్రారంభించి 48 సంవత్సరాలు అవుతుందని రానున్న రెండు సంవత్సరాల కాలంలో అర్థ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోబోతున్న తరుణంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధిలోఉన్న సమస్యలను పరిష్కరించకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. వెంటనే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్ట ప్రకారం 26వేల రూపాయల జీతం అందజేయాలని, పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు వెంకన్న, యకయ్య అంగన్వాడీ మండల కమిటీ నాయకులు అనుమండ్ల రమాదేవి,ధర్మరపువిజయ, మంగమ్మ,మంజుల, హెల్పర్స్ నాయకులు పంతం వెంకటలక్ష్మి, బుర్ర ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం



మహబూబాబాద్, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం అవుతుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా చైర్మన్ పి. వరప్రసాద్ అన్నారు. మంగళవారం మహబూబాద్ జిల్లా కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి రాజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ చైర్మన్ పి వరప్రసాద్ లు హాజరై మాట్లాడుతూ. ఒకరు ఇచ్చే బ్లడ్ వల్ల ముగ్గురికి ప్రాణదానం చేయవచ్చు. సంవత్సరానికి రెండుసార్లు రక్తదానం చేయవచ్చు. రక్తదానం చేసిన వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవు 50 కిలోల బరువు ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఎవరైనా రక్తదానం చేయవచన్నారు. గ్రూప్ తెలియకపోయినా రక్తదానం చేయవచ్చు అని అన్నారు. విద్యార్థులకు సైకాలజిస్ట్ రాధికా రెడ్డి ఆత్మహత్యలు -నివారణ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. డాక్టర్ హితేష్ కుమార్ అవయవదానంపై అవగాహన కలిగించారు. కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు కలిసి మొత్తం 28 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బి. వెంకటేశ్వర్లు రామారత్నమాల, డాక్టర్ టి. యుగంధర్, బొంద్యాలు, శశికాంత్, మల్లేశం, సుజిత్ రెడ్డి, నరహరి, రామ్ రెడ్డి, కాసిం, సంతోష్ కుమార్, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



మహబూబాబాద్, సెప్టెంబర్ 12, (మనం న్యూస్) : మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని వివిధ వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహబూబాబాద్ పట్టణంలో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. 19వ వార్డులో ఫార్మషన్ రోడ్లు పనులను పరిశీలించి సర్వేపల్లి రాధాకృష్ణ జంక్షన్ వద్ద హైమాస్ లైట్స్ ఏర్పాట్లను, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించారు. అదేవిధంగా పట్టణంలోని కోతుల బెడద ఉన్నందున వార్డు కౌన్సిలర్ల ఫిర్యాదు మేరకు కోతులను పట్టించి అడవిలో వదలడం కొరకు కార్యక్రమం చేపట్టారు. అన్ని వార్డులలో కోతులను బట్టి ఆడవిలో వదల డానికి కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి చిదిరాల శరత్, ఎడ్ల శ్రీనివాస్, మిషన్ భగీరథ పి ఆర్ జి సైట్ ఇంజనీర్ రాజేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి గునిగంటి జగన్ తదితరులు పాల్గొన్నారు.



## సోనియాగాంధీ విజయభేరి సభను జయప్రదం చేయండి



గార్ల, సెప్టెంబర్ 12, (మనం న్యూస్) : ఈ నెల 17 న హైదరాబాద్‌లోని తుక్కుగూడలో జరిగే సోనియాగాంధీ విజయభేరీ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు కోరారు. మంగళవారం స్థానిక వర్తక సంఘం భవనంలో రామారావు అధ్యక్షతన మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ విజయ భేరి సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ సోనియా గాంధీ విజయ భేరి సభకు గార్ల మండలం నుండి 1500 మందిని జనసమీకరణ చేసి సభకు తీసుకువెళ్ళేలా మండలంలోని అన్ని బూత్ స్థాయి నాయకులు జడ్పీటీసీ లు ఎంపీటీసీలు సర్పంచులు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు మహిళ కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండ రాముగౌడ్, జవ్వాజి శ్రీను, గుగులోత్ శ్రీను, చిలకబాబు, వినోద, సురేష్, కోల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఖాతాదారు సేవాకేంద్రం కోసం వినతి



దంతాలపల్లి, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): మండలంలోని వేములపల్లి, దొనకొండ పంతులు తండా గ్రామాలకు యూనియన్ బ్యాంక్ సేవా కేంద్రం మరొకటి ఇవ్వాలని దంతాలపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ అజయ్‌కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వేములపల్లి ప్రజలు మాట్లాడుతూ ఒక్కటే బిసి పాయింట్ ఉండడం వలన ఇబ్బంది కలుగుతుందని, ఎక్కువమంది ఖాతాదారులు, మహిళ గ్రూప్‌లు కూడా అధికంగా ఉండడం వలన ఒకటే సేవా కేంద్రంతో ప్రజలకు సేవలు అందించుటకు ఇబ్బందిగా ఉందన్నారు. మరో ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ఇవ్వాలని కోరారు. స్పందించిన మేనేజర్ కొత్త సేవా కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలు గుమ్మడవెళ్లి లక్ష్మణ్, వార్డుమెంబరూ గుమ్మడవెళ్లి సతీష్, ఉస్సేన్, లింగయ్య,ప్రవీణ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి

- సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి విజయ సారధి



తొర్రూర్, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ ఈ నెల 11 నుంచి 17 వ తేదీ వరకు సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా జరుపుతోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి విజయసారధి పేర్కొన్నారు. మంగళవారం తొర్రూరులోని అమరజీవి మన్నూరు వెంకటయ్య స్తూపానికి, పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయ సారధి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన సందర్భంలో, ముఖ్యమంత్రి ఎన్నో పిలుపులు ఇచ్చి, సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి మాట తప్పారన్నారు. తెలంగాణ ప్రజల అభిప్రాయాలను గౌరవించి తెలంగాణ సాయుధ పోరాట కార్యక్రమాలను, రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెరవిశ్వేశ్వరరావు, సిపిఐ పార్టీ తొర్రూరు మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ బందు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గణపురం లక్ష్మణ్, సిపిఐ పార్టీ మండల నాయకులు మంగళంపల్లి మల్ల య్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు బాసటగా ఎంపీ నామ

- సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



ఖమ్మం, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): పేద వర్గాలకు ఎంపీ నామ నాగేశ్వరరావు బాసటగా నిలుస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు చొరవతో చంద్రుగొండ మండల లబ్దిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఆ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావుకు కనకమేడల అందజేశారు. ఈ సందర్భంగా కనకమేడల మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు చొరవతో మంజూరైన కోట్ల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎంపీ లబ్ధిదారులకు పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. దరఖాస్తు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ నామ ఆర్థిక సాయం మంజూరు చేయించి, ఆదుకుంటున్నారని అన్నారు. అడిగిన వెంటనే నామ స్పందించి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటున్నారని చెప్పారు. ఎంపీ గానే కాకుండా నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో కూడా భారీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద వర్గాలను ఆదుకుంటున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో నామ కు మద్దతుగా నిలిచి, మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, పత్తిపాక వెంకన్న, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు మద్దతు తెలిపిన పిసిసి సభ్యులు సంతోష్



మణుగూరు, సెప్టెంబర్ 12, (మనం న్యూస్) : మణుగూరు మండలంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఎదుట గత కొన్ని రోజులుగా అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె జరుగుతున్న విషయం తెలిసిందే. అంగన్వాడి ఉద్యోగులకు టిపిసిసి సభ్యులు డాక్టర్ చందా సంతోష్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల డిమాండ్స్ ప్రకారం ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే రాగానే అంగన్వాడి టీచర్ల కష్టాలను పరిగణలోకి తీసుకొని వారి ప్రతి డిమాండ్ ని నెరవేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్, మణుగూరు మండల టౌన్ అధ్యక్షులు శివ, కంపా రవి, మహిళ మండల ప్రెసిడెంట్ కురపాటి సుమిత్ర, కొమ్ము నాగేంద్ర,మధు మండల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లు సమ్మె



అశ్వాపురం, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): అశ్వాపురం మండలంలో అంగన్వాడి టీచర్లు సమ్మె చేపట్టారు. రెండవ రోజు మంగళవారం అశ్వాపురం మండల కేంద్రంలో సమ్మెకి తెలంగాణ జన సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సంఘీభావాన్ని మద్దతును తెలిపింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నెలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## 11వ వేతన ఒప్పంద బకాయిల చెల్లింపునకు ఉత్తర్వులు జారీ

మంచిర్యాల, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): సింగరేణి కార్మికులకు రావలసిన 2021 జులై 1 నుంచి 2023 ఆగస్టు 31వ తేదీ వరకు రావలసిన 11 వ వేతన ఒప్పందం బకాయిలను చెల్లించేందుకు సింగరేణి యాజమాన్యం మంగళవారం ఉత్వర్వులు జారీ చేసింది. వీటి చెల్లింపుల గురించి గత రెండు నెలలుగా రగడ జరుగుతోంది. ముఖ్యంగా జాతీయ కార్మిక సంఘాలైన ఎఐటియుసి, సిఐటియు, బిఎమ్మెస్, ఐఎన్టీయుసి, హెచ్ఎంఎస్‌లు యాజమాన్యంపై ఒకవైపు, ప్రస్తుతం సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఉన్న బిఆర్ఎస్ అనుబంధ సంఘం టిబిజికెఎస్‌పై మరోవైపు విమర్శలు చేస్తూ తీవ్ర ఒత్తిడిని పెంచాయి. ఈ వేతన ఒప్పందం జరిగిన తర్వాత కోల్ ఇండియా సర్క్యులర్ జరీ చేసి ఆగస్ట్ నెల వేతనాలతో పాటు సెప్టెంబర్ నెలలో 11 వ వేతన ఒప్పందం బకాయిలను కూడా బొగ్గు గని కార్మికులకు చెల్లించాలని కోల్ ఇండియా పరిధిలోని యాజమాన్యాలతో పాటు, సింగరేణి కంపెనీకి కూడా ఆదేశాలు జారీ చేసింది. అయితే కోల్ ఇండియా పరిధిలో అక్కడి కార్మికులకు ఆగస్ట్ నెల వేతనాలతో సెప్టెంబర్ నెలలో చెల్లింపులు జరిగాయి. ఇక్కడ మాత్రం ఇవ్వలేదు. దాంతో సంఘాలు మరింత దూకుడు పెంచడంతో ఈ నెల చెల్లింపులకు ఒప్పుకుని సర్క్యులర్ జారీ చేయడం తో కార్మికులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం బకాయిలను రెండు దఫాలుగా చెల్లించడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్దత వ్యక్తం చేయగా సంఘాల నుంచి తీవ్ర నిరసనలు రావడంతో ఈ నెల 21న ఒకేసారి పూర్తి బకాయి డబ్బులను ప్రస్తుతం అన్ రోల్‌లో ఉన్న వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయనుంది. బకాయిల మొత్తంలో పట్టుపైన సిఎంపిఎఫ్‌తో పాటు పెన్షన్ స్కీం, ఇన్‌కంటాక్స్ , మెడికల్ కార్డు రికవరీ (మొత్తం రికవరీ కాని వారికి మాత్రమే)లను రికవరీ చేసి మిగిలిన సొమ్మును బ్యాంకులో యాజమాన్యం జమచేయనుంది.

# విద్యార్థులు రాసిన సొంత ఊళ్ళ చరిత్ర

- తెలంగాణ సాహిత్య అకాడమీ చేపట్టిన వినూత్న ప్రయోగం



ఖమ్మం, సెప్టెంబర్ 12, (మనం బ్యూరో) : తెలంగాణ సాహిత్య అకాడమి చేపట్టిన ''మనవూరు -మన చరిత్ర'' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెండువేల గ్రామాల చరిత్ర నమోదు అయ్యిందని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరు గౌరీశంకర్ తెలిపారు. ఒక సంవత్సర కాలంగా సాహిత్య అకాడమి డిగ్రీ విద్యార్థులచే సొంత ఊళ్ళ చరిత్రను రాయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అపూర్వమైన స్పందన లభించిందన్నారు. ఖమ్మంలోని ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల విద్యార్థులు రాసిన 568 గ్రామాల చరిత్రను కళాశాల ప్రిన్సిపాల్ డా. ముహమ్మద్ జాకీరుల్లా విద్యార్థులు కలిసి సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లకు అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు స్థానిక ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన ''మనవూరు -మన చరిత్ర'' ప్రాజెక్టులో జిల్లా కలెక్టరుతో కలిసి జూలూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు, విద్యార్థులు సంయుక్తంగా జరిపిన కృషికి నిదర్శనంగా రెండువేల గ్రామాల చరిత్ర పూర్తి కావడం గర్వించదగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో తమ ఊరిపై ఉన్న అవగాహనను తెలపడమే కాకుండా వారిలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని చెప్పారు. అనేక గ్రామాలలో విద్యార్థులు అధ్యాపకులు, సాహిత్య అకాడమీ భాగస్వామ్యంతో క్షేత్రస్థాయికి వెళ్ళి ఊరి విశేషాలను తెలుసుకుంటుంటే తెలంగాణ లోని ప్రతి ఊరికి ఒక మహోజ్వల చరిత్ర ఉందని ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పినట్లయ్యిందని వెల్లడించారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో నెలకొని ఉన్న దేవాలయాలు, మసీదులు, చర్చీలు, స్థానిక దేవతలు, జాతరలు, పండుగలు, ఆధ్యాత్మికంగా తరతరాలుగా జరుగుతున్న సంప్రదాయ విశేషాలను తమ ఊరిలో ఎంత గొప్పగా నిక్షిప్తమై ఉన్నాయో విద్యార్థులు తమ ఊరి చరిత్రలో నమోదు చేశారని పేర్కొన్నారు. తన ఊరిని ఆనుకుని ఉన్న నదులు, ఏర్లు, వాగులు, వంకలు, బావులు, చెట్లు, పుట్టలు, పర్యావరణ శోభతో తన ఊరు ఏవిధంగా మరిచిపోలేని యాదిగా తమ హృదయాల్లో ఎలా నిండిందో పిల్లలు కలాలు పట్టుకుని తమ ఊరి చరిత్రలో రాశారన్నారు. బోనాలు, బతుకమ్మలు, జాతరలు, కులదైవాల మొక్కులు, ఈ గ్రామచరిత్రల్లో వివరించారన్నారు. హిందూ ముస్లిం క్రయిస్తవ సర్వ మతాలు, సర్వ కులాలు గ్రామంలో కలగలిసి తరతరాలుగా ఎలా సహజీవనం చేస్తున్నారో విద్యార్థులు తమ సోయితో చాటి చెప్పారన్నారు. ఇప్పటికీ గ్రామంలో వావివరుసలతో పిలుచుకోవడం, ఎక్కువ తక్కువ స్థాయిలు మరిచి సహజీవనం చేస్తూ జీవించే జీవనవిధానాన్ని ఈ గ్రామాచరిత్రలో రికార్డు చేశారని విశ్లేషించి చెప్పారు. ఊరి మహనీయుల చరిత్రను కూడా ఇందులో పొందుపరిచారని చెప్పుకొచ్చారు. నాటి వీరతెలంగాణ పోరాటంలో, నేటి వేరు తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన తమ ఊరి త్యాగధనుల చరిత్ర విద్యార్థుల కలాల సాక్షిగా నమోదయ్యిందన్నారు. తమ ఊరిలో ఉన్న అంగన్వాడీ ద్వారా ఊరు బడి ద్వారా తన ఊరు పొందిన చైతన్యాన్ని చెప్పడం జరిగిందన్నారు. తమ ఊరి నుంచి ఎదిగి వచ్చిన వాళ్ళు దేశదేశాలకు ఎలా విస్తరిస్తూ పోయారో కూడా ఆ చరిత్రలో చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత గత పదిసంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ ''మనవూరు -మన చరిత్ర''లో పొందుపరిచారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ విద్యార్థులు 568 గ్రామాల చరిత్రను రాయడం ఒక నూతన చరిత్రకు శ్రీకారం చుట్టినట్లయ్యిందని ఇది గర్వించదగిన విషయమని తెలిపారు. కలెక్టరు గౌతమ్ మాట్లాడుతూ, చరిత్రను నిర్మిస్తున్న ప్రజలదే అసలు చరిత్ర అన్నారు. ఊరి చరిత్రను రాసిన వారిని ఊరు ఎప్పటికి గుర్తు పెట్టుకుంటుందని ఆయన తెలిపారు. ఈ నాడు ఈ విద్యార్థులు రాసిన చరిత్రే భవిష్యత్తు తరాలకు గెజిటుగా మారుతుందన్నారు. తమ ఊరి చరిత్రలను రాసి చరిత్రలో తమ కంటూ ఒక అధ్యాయాన్ని రాసుకున్న విద్యార్థులు ధన్యులన్నారు. మీ ఊరి చరిత్రలను చూస్తే మీరే కనిపిస్తారని చెప్పారు. సాహిత్య అకాడమీ చేపట్టిన ఈ కార్యక్రమానికి అండగా నిలవడమే కాకుండా విద్యార్థులు రాసిన చరిత్ర పుస్తకాలను వెలుగులోకి తేవడానికి అన్ని విధాలుగా సహకరిస్తామని గౌతమ్ తెలిపారు. విద్యార్థులు రాసిన 568 గ్రామాల చరిత్ర ప్రతులను కళాశాల ప్రిన్సిపాల్ మొహమ్మద్ జాకీరుల్లా సాహిత్యఅకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, కలెక్టర్ గౌతమ్ లకు అందజేశారు. ఈ సభలో డా.బి.వి.రెడ్డి, వైస్-ప్రిన్సిపాల్ డా.టి. జీవన్ కుమార్, వైస్-ప్రిన్సిపాల్, డా.సీతారాం, డా.మిల్టన్, చరిత్ర శాఖాధ్యక్షులు, డా.జె.రమేష్, తెలుగు శాఖాధ్యక్షులు, డా.సర్వేశ్వరరావు, కామర్స్ విభాగాధ్యక్షులు, డా.వరలక్ష్మి, ఆంగ్లశాఖాధ్యక్షులు, అత్తోట సాంబశివరావు, హిందీ శాఖాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు



ఖమ్మం, సెప్టెంబర్ 12, (మనం బ్యూరో) : మహిళల ఆరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వారికి ప్రత్యేకంగా పలు వ్యాధులుపై అవగాహన కల్పించడంతో పాటు చికిత్సలు నిర్వహించేందుకు ప్రత్యేక ఆరోగ్య మహిళాకేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం స్థానిక పాత మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని బస్తీ దవాఖానాలో ఏర్పాటు చేసిన నూతన ఆరోగ్య మహిళ కేంద్రాన్ని కలెక్టర్, నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా మహిళ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేకంగా ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక ఓపీని ఏర్పాటు చేసి మహిళలకు సంబంధించి క్యాన్సర్ స్క్రీనింగ్, ఓరల్ కాన్సర్, బ్రెస్ట్ కాన్సర్, డయాగ్నోస్టిక్ , సూక్ష్మపోషక లోపాలు, మూత్ర నాళిక ఇన్ఫెక్షన్స్, పీసీవోడీ, ఎస్ టిఐ, స్త్రీల శరీర బరువు నిర్వహణ తదితర మహిళల వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నట్లు ఆయన అన్నారు. మొదటి విడతగా మార్చి 8 మహిళా దినోత్సవం నాడు జిల్లాలో 6 ఆరోగ్య మహిళ కేంద్రాలు ఎం.వి. పాలెం, మంచుకొండ, వైరా, కామేపల్లి, చెన్నూరు, బోనకల్‌లలో ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఇప్పటివరకు ఈ కేంద్రాలలో 5795 మంది నమోదై చికిత్స పొందినట్లు తెలిపారు. వీరిలో 790 మందికి ఉన్నత ఆరోగ్య కేంద్రాలకు రెఫర్ చేసినట్లు పేర్కొన్నారు. రెండో విడతగా స్థానిక పాత మునిసిపల్ కార్పొరేషన్‌లోని బస్తీ దవాఖాన, సుబ్లేడు, ముదిగొండ, నేలకొండపల్లి, వేంసూరు, లంకాసాగర్‌లలో ఆరోగ్య మహిళా కేంద్రాలు ప్రారభించినట్లు ఆయన తెలిపారు. ప్రతీ మంగళవారం ప్రత్యేకంగా మహిళా విభాగంచే ప్రత్యేక డాక్టర్లతో మహిళలకు పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ప్రోగ్రామ్ అధికారి డా. సైదులు, మెప్మా డిఎంసి సుజాత, వైద్యాధికారులు డా. సంధ్యారాణి, డా. రీతూ చౌదరి, డా. అవేంజిలిన, డా. లోహిత, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభేరి సభకు భారీగా తరలి రావాలి

- 17న ఐదు గ్యారెంటీ కార్డుల ప్రకటన చేయనున్న సోనియా
- జనసమీకరణకు బూత్ లెవల్‌లో సమావేశాలు
- కాంగ్రెస్ శ్రేణులకు సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క దిశనిర్దేశం



ఖమ్మం, సెప్టెంబర్ 12, (మనం బ్యూరో) : తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన అధినేత్రి సోనియా గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యే విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు కదిలి రావాలని సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క కోరారు. రాష్ట్ర ప్రజల స్థితిగతులు మార్చే విధంగా, భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా హైదరాబాదులో నిర్వహించే విజయభేరి బహిరంగ సభలో సోనియా గాంధీ ఐదు గ్యారెంటీ కార్డు ప్రకటనలు చేస్తారుని, ఈ సభ విజయవంతం కోసం జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఊరూరా, బూత్‌ల వారిగా సమావేశాలు నిర్వహించి ప్రజలు తరలి వచ్చేలా చూడాలన్నారు. ఖమ్మంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విజయభేరి సభ విజయవంతం కోసం జరిగిన సన్నాహక సమావేశంలో భట్టి ప్రసంగించారు. మంగళవారం నుండి ఈ నెల 15వ తేదీ వరకు బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు చేసిన తప్పిదాలు, వైఫల్యాలు, సంపద లూటీ, ఆర్థిక దోపిడీ, ప్రజలు పడుతున్న ఇబ్బందులను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా చార్జీషీట్ వేయాలన్నారు. ఈ నెల 17న విజయభేరి బహిరంగ సభలో సోనియా గాంధీ ప్రకటించే గ్యారెంటీ కార్డు ప్రకటనలను, 18న సిడబ్ల్యుసి సభ్యులతో కలిసి గడప గడపకు వెళ్లి గ్యారంటీ కార్డులు పంపిణీ చేసి ప్రజలను కాంగ్రెస్ పార్టీలో మమేకం చేయాలలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తూ.చ తప్పకుండా హామీలను అమలు చేస్తామన్న భరోసా ప్రజలకు కల్పించాలన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు వేరు వేరు కాదని, రెండూ ఒకటేనని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు బీ టీం బిజెపి అని, బిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్టేనని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో తీసుకువచ్చిన అనేక బిల్లులకు బిఆర్ఎస్ ఎంపీలు ఓట్లు వేశారు. బిజెపిని సమర్థించిన బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్టుగానే అవుతుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చడం కోసం బిజెపి కుట్ర చేస్తోందన్నారు. మతాల పేరిట విభజించి దేశ సంపద, వనరులను బహుళ జాతి కంపెనీలకు దోచిపెడుతోందన్నారు. ప్రమాదంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని బిజెపి, బిఆర్ఎస్ నుంచి కాపాడేది ఒక కాంగ్రెస్ పార్టీనేనన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపైన అక్రమ కేసు పెట్టి, జైలు శిక్ష పడేలా చేసి, పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయించి, నివాసం ఉంటున్న ఇల్లును ఖాళీ చేయించి గెంటి వేయించడం అందులో భాగమేనన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు సిద్ధాంత ప్రకారంగా ముందుకు వెళ్లాలని, వ్యక్తిగత కక్ష్య సాధింపులకు పాల్పడటం మంచిది కాదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక ఎఐసిసి, సిఈసి మార్గదర్శకాల ప్రకారం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలు ముందస్తుగా ప్రకటించడం వ్యూహాత్మకం కాదని, తెలంగాణలో దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిపక్షం, ప్రజాస్వామ్యం లేకుండా చేసిందన్నారు. ప్రభుత్వ వేధింపులు నిర్బంధాన్ని ఎదుర్కొంటూ కొద్ది మంది కాంగ్రెస్ ను కాపాడుతూ వచ్చారుని, కాంగ్రెస్ భావ జాలాన్ని ప్రచారం చేసి బ్రతికిస్తూ వచ్చే వారికి కాంగ్రెస్ పార్టీ తప్పనిసరిగా గుర్తిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీలు విహెచ్ హనుమంతరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పొదెం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరి వికాస్‌పై రైతులకు అవగాహన సదస్సు



ఆళ్లపల్లి, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): మండల పరిధిలోని బోడైకుంట గ్రామపంచాయతీలోని రైతుల తో సోమవారం ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి గిరి వికాస్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా గిరిజన రైతులు సాగుకు ఉపయోగపడే గిరి వికాస పథకాన్ని చేపట్టిందని ఈ పథకం ద్వారా గిరిజనులకు వ్యవసాయం పనులకు నీటి కొరత ఏర్పడకుండా వ్యవసాయం సులువు అవుతుందని దీని ద్వారా వ్యవసాయానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఊకె కిషోర్ బాబు, పూణెం కృష్ణ, ఖయ్యూం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల పనులు పూర్తి కావాలి

- క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించిన కలెక్టర్




ఖమ్మం, సెప్టెంబర్ 12, (మనం బ్యూరో) : ప్రభుత్వ వైద్య కళాశాల మిగులు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, వైద్య కళాశాల ఏర్పాటు పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. క్లినికల్ హిస్టాలజీ ల్యాబ్, లెక్చర్ హాళ్లు, అంఫిబియా/హేమటాలజీ ల్యాబ్, టీచింగ్ రూమ్, మ్యూజియం, బయో కెమిస్ట్రీ ల్యాబ్, లైబ్రరీ, తదితర అన్ని గదులు కలియ తిరిగి పరిశీలించారు. ఫర్నీచర్, పరికరాలతో సహా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ప్రారంభంలో ఉన్న స్థలాన్ని పార్కింగ్ అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతర్గత రహదారులు, పరిసరాల లెవలెంగ్ పూర్తి చేయాలన్నారు. పిచ్చి మొక్కలు, వ్యర్థాలు తొలగించాలని, కళాశాల లోపల, బయట శుభ్రం చేయాలని ఆయన తెలిపారు. ఖాళీ ప్రదేశాల్లో గార్డెనింగ్ చేపట్టాలని ఆయన అన్నారు. ఈ నెల 15 న కళాశాల ప్రారంభం కానున్నట్లు, 14న వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు కళాశాల ను సందర్శించనున్నట్లు, ఆలోగా ఏ చిన్న పని పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. పర్యటన ఏర్పాట్లపై ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వరరావు, టీఎస్ఎంఐడిసి ఇఇ ఉమామహేశ్వరరావు, డిఇ శ్రీనివాస్, వైద్య కళాశాల ప్రొఫెసర్లు ఉన్నారు.

## ఆరోగ్య మహిళా క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



ముదిగొండ, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): మహిళలు ఆరోగ్య వంతంగా ఉండాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా క్యాంపుని సద్వినియోగం చేసుకోవాలని యంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ పసుపులేటి దుర్గ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముదిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, సర్పంచ్ మందరపు లక్ష్మి ,కోటి అంతరాములు, మండల వైద్యాధికారి అరుణ దేవి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంకా మల్లయ్య, మందరపు ఎర్రవెంకన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నతండ్రిని బస్టాండ్‌లో వదిలేసిన కొడుకు



బూర్గంపహాడ్, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): బూర్గం పహాడ్ మండల పరిధిలో గల మోతేపట్టి నగర్ గ్రామపంచా యతీలో గల బస్సు షెల్టర్‌లోఓ తండ్రిని కొడుకు వదిలేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పూర్తి వివరాలు చెప్పలేని స్థితిలో వృద్ధుడు ఉన్నాడు. కొంత వివరాలను సేకరించగా అతని పేరు బర్ల నారాయణ అని, కొడుకు పేరు బర్ల వెంకన్న అని చెప్పాడు. నారాయణ మతిస్థిమితం సరిగా లేనందున పూ ర్తి వివరాలు చెప్పలేకపోతున్నాడు. ఈ విషయాన్ని పలు స్వచ్ఛంద సంస్థలు గమనించి ఈ అభాగ్య తండ్రి వేదనను గుర్తించి సహాయ సహకారాలు అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

• జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : జిల్లాలోని స్కానింగ్ సెంటర్లు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రా ప్రియేట్ అథారిటీ కమిటీ (పిసి, పిఎన్డిటి ఆక్ట్ ) సమావేశం ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసే హాస్పిటల్, స్కానింగ్ సెంటర్ల పై ఆకస్మిక తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్ చేపట్టాలని కమిటీ సభ్యులకు సూచించారు. స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న యాజమాన్యాల వారిని సమావేశపరిచి వారికి అవగాహన కల్పించి అనంతరం తదుపరి ఆమోదం తెలియజేయాలని కలెక్టర్ కమిటీ మెంబర్లకు సూచించారు. సమాజంలో స్త్రీ, పురుషులు ఇద్దరు సమానమే అని లింగ వివక్ష ఉండకూడదని పేర్కొన్నారు. గర్భంలో ఉన్న పిండం, తల్లి ఆరోగ్య పరిస్థితిపై పరీక్ష కోసం స్కానింగ్ పరికరాలు వాడాల్సి ఉంటుందని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం ద్వారా భ్రూణ హత్యలను నివారించవచ్చు అని అన్నారు. భ్రూణ హత్యలతో భవిష్యత్తులో ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుందని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్న స్కానింగ్ సెంటర్ల వారి రిజిస్ట్రేషన్ తొలగించడం,క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.ప్రజలలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టంపై అవగాహన పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బి.భూపాల్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ టి.సర్కార్,డిఎం, హెచ్ఓ. రామ గిడ్డయ్య, డాక్టర్ బాల మద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.





## అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే ఆహారంతో ఆరోగ్యం పదిలం

• డాక్టర్ శ్రావణి



రుద్రవరం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : అంగనవాడి కేంద్రాలలో ఇచ్చే ఆహారమును గర్భిణలు బాలింతలు తప్పకుండా తీసుకోవాలని రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావణి తెలిపారు. మంగళవారం మండలంలోని చిన్న కంబలూరు అంగనవాడి సెంటర్లో పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే విధంగా ఆహారాన్ని తీసుకోవాలని గర్భవతులు బాధితులకు సూచించారు. ఆకుకూరలు కూరగాయలు పండ్లు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే రైస్, దాల్, ఆయిల్, గుడ్లు ,పాలు, రాగి పిండి, అటుకులు, ఖర్జూర, బెల్లం, పౌష్టికాహారం గురించి గర్భవతులకు బాలింతలకు తెలియజేసి సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు ఈసీసీఈ కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ యాక్టివిటీస్ వలన శారీరకాభివద్ధి భాషాభివద్ధి మానసికాభివద్ధి పిల్లలు మెదడు అభివృద్ధి జరుగుతుందని మహిళలకు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళావతి, ఎమ్మెల్ హెచ్ పి, సువర్ణ, ఎంపీహెచ్ఎస్, ఝాన్సీ రాణి, హెల్త్ అసిస్టెంట్ చంద్రకుమారి, అంగనవాడి టీచర్లు పద్మావతి, షాహినూర్, ఆశా కార్యకర్తలు శ్రీలక్ష్మి, కపావతి, పలువురు గర్భిణి స్త్రీలు, తల్లులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిల్లిగుండ్లలో డెంగ్యూ కేసుల పరిశీలన

• జిల్లా మలేరియా అధికారి ఎనూక రాజు



గోనెగండ్ల, సెప్టెంబర్ 12, (మనం న్యూస్) : గోనెగండ్ల మండల పరిధిలోని పిల్లిగుండ్లలో రెండు డెంగ్యూ కేసులు నమోదు కావడంతో వాటి కారణంగా గ్రామంలో అన్ని వీదులను పరిశీలించి కేసు నమోదు అయిన ప్రదేశాలలో దోమల మందును పిచికారి చేయించారు జిల్లా మలేరియా అధికారి ఏ. నూకరాజు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ ఏ విధంగా వస్తుందో అవి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు సీజనల్ వ్యాధ్యులు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో సబ్ మానిటర్ అధికారి సాయి బాబా, సూపర్ వైజర్స్ హనుమంతు, పరమేష్, ఎంఎల్హెచ్పి, ఆశ వర్కర్లు,పిఎస్ పాల్గొనట్లు ఆయన తిలిపారు.

## ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024 తయారీపై కలెక్టర్లతో సమీక్ష

కర్నూలు, సెప్టెంబరు, 12, మనం న్యూస్ : ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024 తయారీపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు.మంగళవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఓటర్ల జాబితా పునః పరిశీలన, 6,7,8 ఫామ్ల స్వీకరణ, ఇంటింటి సర్వే, డూప్లికేట్, షిఫ్టెడ్, డెత్ ఎలెక్టోరల్స్, జంక్ క్యారెక్టర్, 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న హౌసెస్, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్, మొదటి, రెండవ, మూడవ దశ లో ఎపిక్ కార్డ్స్ జనరేషన్, ప్రిటింగ్, పంపిణీ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మాట్లాడుతూ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశాల్లో లేవనెత్తిన అంశాలపై కూలంకషంగా పరిశీలించి వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 16వ తేదిన నిర్వహిస్తున్న ఎఫెల్సి (ఎఫ్ ఎల్ సి) వర్క్ షాప్కు జిల్లా కలెక్టర్లతో పాటు ఒక సీనియర్ సూపర్వైజరీ అధికారి హాజరు కావాల్సి ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కర్నూలు జిల్లాలో తీసుకున్న చర్యలను వివరిస్తూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో తొలగించబడిన ఓటర్ల కు సంబంధించి పూర్తి స్థాయిలో పున: పరిశీలించడం జరిగిందన్నారు.. రాజకీయ పార్టీ ప్రతినిధుల నుండి వచ్చిన 57,370 ఫిర్యాదులను కూడా పరిష్కరించడం జరిగిందన్నారు. ఫార్మ్-6కు సంబంధించి 65,846, ఫార్మ్-7కు సంబంధించి 46,912, ఫార్మ్-8 కు సంబంధించి 54,561 వచ్చాయని, వాటిని ఎంక్వైరీ చేయడం జరిగిందన్నారు. రెండు రోజులలోపు వీటిని ఆన్లైన్లో అప్డేట్ చేయడం జరిగిందన్నారు.



పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్కు సంబంధించి ఏఈఆర్ఓలు పరిశీలించడం జరిగిందన్నారు. ఒకే ఇంట్లో పది మంది కంటే ఎక్కువగా ఓటర్లకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిశీలించి అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. అనమొలీస్కు సంబంధించి 176 జంక్ క్యారెక్టర్స్ ఎంక్వైరీ చేయడం జరిగిందని, అదే విధంగా మండల, జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నుండి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లిఖార్జునుడు, రమ, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వచ్చే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

• పశుసంవరక శాఖ డిప్యూటీ డెరెకర్ జె.వి.రమణ



రుద్రవరం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : పశువులకు వచ్చే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డైరెక్టర్ జే. వి.రమణ తెలిపారు. మంగళవారం ఆలమూరు పశు వైద్యశాల పరిదిలో చేపట్టిన పశువులకు వచ్చే పా రుడు వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పశు వైద్యశాలలో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్యశాల పరిధిలో 40 వేల, పశువులు మేకలు గొర్రెలు పైగా ఉన్నాయని వీటికి ప్రస్తుత సీజన్లో పారుడు వ్యాధి నివారణకు టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు టిఎం,ఆర్ ,దాణ విత్తనాలు, గడ్డి కత్తిరించే యంత్రాలు సబ్సిడీకి అందుబాటులో ఉన్నాయన్నారు. కావలసిన రైతులు 50 శాతం సబ్సిడీతో వాటిని కొనుగోలు చేయవచ్చు అన్నారు. ఆయన వెంట రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ గిడ్డయ్య, ఆలమూరు పశువైద్యాధికారి డాక్టర్ నాగ ప్రసన్న పశువైద్య సిబ్బంది ఉన్నారు.

## పసుపుల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బ్లడ్ డొనేషన్ ప్లాంటేషన్ క్యాంప్



కర్నూలు,సెప్టెంబర్ 12, మనం న్యూస్ : కర్నూలు మండలంలోని పసుపుల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పసుపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయబ్లడ్ డొనేషన్ క్యాంపు జరిగినది. ఈ క్యాంపు సమావేశం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.విజయమ్మ మాట్లాడుతూ ఉచిత రక్తదానం గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. 18 సంవత్సరంలు దాటిన ప్రతి ఒక్క వ్యక్తి రక్తదానం చేయవచ్చని, ఈ విధంగా రక్తదానం చేయడం వలన ఆపదలో ఆదుకున్న వారమవుతామని ఆమె తెలిపారు. ఈరోజు మన పాఠశాలలో రెడ్ క్రాస్ సొసైటీ వారు మన పాఠశాలకు మొక్కలు దానం చేయడం వలన వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు మనం నివసించే ఏరియాలో ఈ విధంగా మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామని తెలిపారు. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపులో పాల్గొన్న రెడ్ క్రాస్ సొసైటీ వారికి మరియు పాఠశాల సిబ్బందికి , విద్యార్థులకు ప్రత్యేకమైన కతజ్ఞతలు తెలిపారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



పత్తికొండ సెప్టెంబర్ 12, మనం న్యూస్ : పత్తి కొండ మండలంలో ఉన్న, జెఎం తాండ స్కూ ల్లో పనిచేస్తున్న,ఉపాధ్యాయురాలు కళ్యాణికి సూర్ గ్రామంలో ఎస్ డబ్ల్యూ పాఠ శాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు వి నూతన్లకు జిల్లాలో ఉత్తమ ఉపాధ్యా యురాలు గా అవార్డుకు ఎంపిక పట్ల వీరికి ఇద్దరికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా పూలమాలలు శా లువలు వేసి సన్మానం చేయడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎంఈఓలు మస్తాన్వలి, రమేష్, మాజీ సర్పంచ్ సోమశేఖర్, కొత్తపల్లి శంకర య్య, హెడ్మా స్టర్ మాలతి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి అప్పరి శ్రీనివాసులు,ఫారెస్ట్ డిపార్ట్మెంట్, రవి,బీసీ ఎంప్లాయిస్ అసోసియేష న్ తాలూకా కన్వీనర్ గంగన్న, చిన్న రంగన్న వాల్మీకి సంఘం పత్తికొండ మండల కన్వీనర్ పుచ్చకాయలమాడ రాముడు,టీచర్ తెలుగు పండిట్ జయచంద్ర ,జొన్నగిరి వార్డెన్ రమేష్, పగిడిరాయి హెల్త్ అసిస్టెంట్ రమేష్ చిన్నహుల్తే, సెక్రెటరీ రామకష్ణ, ఉపాధ్యా యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య



రుద్రవరం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ : మండల కేంద్రం రుద్రవరంలోని పడమటి వీధికి చెందిన వెంకటలక్ష్మి ( 32) వివాహిత వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శరత్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన వివరాల మేరకు మహాదేవపురం గ్రామానికి చెందిన వెంకటలక్ష్మిని రుద్రవరం గ్రామానికి చెందిన సుబ్బారాయుడు అనే వ్యక్తి 14 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారన్నారు. వీరికి ఒక అబ్బాయి ఇద్దరు అమ్మాయిలు ఉన్నారన్నారు. అయితే గత కొన్ని రోజుల నుంచి భర్త సుబ్బరాయుడు అత్త వెంకటలక్ష్మి మరది నాగేంద్ర ఆమెను అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేసే వారన్నారు. వారు వేధింపులు తారలేక పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకుందన్నారు. మతురాలు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## కొత్త పింఛన్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 12, (మనం న్యూస్) : నందికొట్కూరు మున్సిపాలిటీలోని సాయిబాబ పేట 8వ సచివాలయం పరిధిలోని 16,17వ వార్డులో అర్హత ఉండి లబ్ది పొందని వారికి రీవెరిఫికేషన్ చేసి రెండో విడత జాబితాలో భాగంగా మంగళవారం కొత్త పింఛన్లను పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ కొత్త పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ అబ్దుల్ రవూఫ్, కాటెపోగు చిన్నరాజు, లాలు ప్రసాద్ వైసిపి నాయకులు డి.రమేష్ వాలంటీర్ సురేష్, ఖాజాలు పాల్గొన్నారు.

## 16న చింతాలముని నల్లారెడ్డి స్వాముల టెంకాయల వేలం

గోనెగండ్ల, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): గోనెగండ్ల మండల కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ఆది చింతాలముని నల్లారెడ్డి స్వాముల దశమి అక్టోబర్ నెల 4,5,6,7,8 తేదీలలో జరిగే దశమి ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 16వ తేదీన టెంకాయల వేలం నిర్వహిస్తున్నామని ఆలయ పూజారులు తెలిపారు. దశమి ఉత్సవానికి రాష్ట్రంలోని నలుమూలల నుండే కాక తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలనుండి కూడా భక్తులు వస్తారని కావున టెంకాయల వేలానికి అందరూ పాల్గొనాలని ఆలయ కమిటీ కోరింది.

## మండల స్థాయి వాలీబాల్ పోటీలలో రన్నర్గా నిలిచిన జడ్పీహెచ్ఎస్ మిలిటరీ కాలనీ జట్టు




కర్నూలు: సెప్టెంబర్ 12 మనం న్యూస్ : కర్నూలు నగర శివారులోని నందనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిలటరీ కాలనీ విద్యార్థులు మండల స్థాయి బాలుర వాలీబాల్ టోర్నమెంట్ విభాగంలో ఫైనల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇ.తాండ్రపాడు జట్టుపై ఓడి రన్నర్ గా నిలిచారు. అలాగే షాట్ పుట్ విభాగంలో భాను తేజేశ్వర్ గౌడ్ ద్వితీయ స్థానంలోనూ,100 మీటర్స్ రన్నింగ్ విభాగంలో ఎస్.మునిర్ అహ్మద్ ద్వితీయ స్థానంలోనూ, 400 మీటర్స్ రన్నింగ్ విభాగంలో విష్ణువర్ధన్ ద్వితీయ స్థానంలోనూ విజయాలు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపుని తెచ్చారు. గవర్నమెంట్లో గెలుపొందిన, పాల్గొన్న జట్టులోని ప్రతి సభ్యునికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.రాజేశ్వరి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## రేపు ఓర్వకల్లులో జగనన్నకు చెబుదాం - స్పందన

• జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, సెప్టెంబరు, 12, మనం న్యూస్ : మండలాల్లో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం నిర్వహణలో భాగంగా ఈ నెల 14 వ తేదీన ఓర్వకల్లు మండలంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో తెలిపారు ఈ నెల 13 వ తేదీన ముఖ్య మంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా పత్తికొండలో నిర్వహించాల్సిన జగనన్న0కు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## యోగ పోటీలలో సత్తా దాటిన సంసిద్ శ్రీలక్ష్మి పాఠశాల విద్యార్థులు

కర్నూలు, సెప్టెంబరు 12, మనం న్యూస్ : ఈ నెల 9 వ తేదీన యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వ ర్యంలో కర్నూలు ఇండోర్ స్టేడియంలో జరిగిన 48వ రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో సంసిద్ శ్రీల గక్ష్మి పాఠశాల విద్యార్థులు మను శ్రీ (8-10 బాలికల విభాగం) సాత్విక (8-10 బాలుర విభాగం) కష్ణప్రియ (10-12 విభాగం ) పాల్గొని మొదటి స్థానంలో నిలిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భా న్ని పురస్కరించుకొని సంసిద్ స్కూల్ చైర్మన్ శ్రీవాస శ్రీనివాస రావు,సీఈవో మేడం ఇందూ సాను,పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సుశీల విద్యా ర్థులను అభినందించారు.




## కలెక్టరేట్ మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయండి

• జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, సెప్టెంబరు, 12, మనం న్యూస్ : కలెక్టరేట్ భవన సముదాయంలోని మరమ్మత్తు పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సిపిఓను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కలెక్టరేట్ భవన సముదాయంలో చేపడుతున్న పునరుద్దరణ పనులలో భాగంగా సిపిఓ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఫ్లోరింగ్, ఇతర నిర్మాణపు పనులను పరిశీలించి,పనులు నాణ్యతగా చేయాలని పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ వెంట చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అప్పలకొండ తదితరులు ఉన్నారు.



# గతంలోనూ ఈ జిమ్మిక్కులు చూశాం

హైదరాబాద్: 'వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనేది కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న చీప్ జిమ్మిక్కు. ప్రజల అటెన్షన్‌ను పక్కదారి పట్టించే కుట్ర. గతంలోనూ ఈ తరహా జిమ్మిక్కులు చూశాం. గతంలో మోదీ ఇచ్చిన హామీలేవీ నెరవేరనందునే బీజేపీ ఇలాంటి అంశాలను తెరమీదకు తెస్తోంది. త్వరలో ఎన్నికలు జరిగే 5 రాష్ట్రాల్లో బీజేపీ ఓటమి ఖాయంగా కనిపిస్తున్నందున తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ఇప్పట్లో జరగకుండా ఆపే కుట్ర జరుగుతోంది. ఆయా రాష్ట్రాల్లో ఓటమి పాలైతే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతికూల ప్రభావం చూపుతుందనే భయంతో ప్రజలను గందరగోళ పరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. జమిలి ఎన్నికల పేరిట ప్రజల దృష్టిని మళ్లించడంలో బీజేపీ కొంతమేర సక్సెస్ అయ్యింది..' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె.తారక రామారావు అన్నారు. మంగళవారం ప్రగతిభవన్‌లో మీడియా ప్రతినిధులతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఆ శక్తి ఎవరికీ లేదు: 'వన్ నేషన్ వన్ ఎలక్షన్ను ఆపే శక్తి కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా ఎవరికీ లేదు. మోదీ లాంటి వ్యక్తి ఏదో ఎజెండా లేకుండా దీనిని తెరమీదకు తెస్తారని అనుకోవడం లేదు. 17 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉన్నందున ఈ విధానాన్ని అమలు చేస్తారనే అనుమానం ఉంది. అయితే ఈ నెల 18న ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాల్లో ఏం జరుగుతుందో మోదీ, అమిత్ షా మినహా ఎవరికీ తెలియదు. రామ మందిరం ప్రారంభం తర్వాతే మోదీ ఎన్నికలకు వెళితే ఏప్రిల్, మే నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతాయి. ఈలోగా ఎన్నికలు జరిగే తెలంగాణ సహా ఐదు రాష్ట్రాలకు సెపరేట్గా పోలింగ్ నిర్వహించే ఉద్దేశం మోదీకి లేదు. ఎలాగైనా ఐదు రాష్ట్రాల ఎన్నికలను ఎత్తగొట్టాలనే జమిలి ఎన్నికలను తెరమీదకు తెస్తున్నారు. అయితే దీనికి అనుసరించే విధానం ఏంటి? పార్లమెంటు సమావేశాల్లో రాజ్యాంగ సవరణ చేసి ఐదు రాష్ట్రాల ప్రస్తుత అసెంబ్లీ గడువు పెంచుతారా? లేక రాష్ట్రపతి పాలన విధిస్తారా? వంటి అంశాలపై స్పష్టత లేదు. రాష్ట్రపతి పాలన విధిస్తే కేంద్రం విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. మోదీ ఒక్కరోజు కూడా అధికారం వదులుకునే రకం కాదు కాబట్టి మమ్మల్ని కూడా అటు వైపు గుంజుకు వెళ్లే ప్రయత్నం చేస్తారు. మామూలుగా అయితే వచ్చే నెల 5 లేదా 10 తేదీ లోపు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావాలి..' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**తెలంగాణ, మహారాష్ట్రలోనే పోటీ**

'పార్లమెంటులో ప్రస్తావనకు వచ్చే అంశాలను చూసిన తర్వాతే బీఆర్ఎస్ వైఖరి వెల్లడిస్తాం. అయితే జమిలి ఎన్నికలు వచ్చినా మాకు ఎలాంటి నష్టం లేదు. ఈసారి తెలంగాణ ప్రజలు అటు లోక్‌సభ, ఇటు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఏకపక్షంగా అనుకూల తీర్పును ఇస్తారు. జమిలి ఎన్నికలు వస్తే మోదీ, షా దేశమంతటా ఫోకస్ చేయాల్సి వస్తుంది. మేము తెలంగాణ, మహారాష్ట్రలోనే పోటీ చేస్తాం.

ఒకవేళ ఎన్నికలు వాయిదా పడితే 'పాలమూరు- రంగారెడ్డి', 'సీతారామ' వంటి ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటాం. పార్టీలో అంతర్గత అంశాలు సరి చేసుకోవడానికి మాకు మరింత సమయం దొరుకుతుంది. అయితే తెలంగాణ, ఛత్తీస్గఢ్, రాజస్తాన్ వంటి ఒకటి రెండు రాష్ట్రాల కోసం ఎన్నికలు వాయిదా వేసి మోదీ బదనాం అవుతాడని అనుకోవడం లేదు..' అని మంత్రి అన్నారు.

**90కి పైగా సీట్లలో బీఆర్ఎస్ గెలుపు**

'కమ్యూనిస్టుల ఐడియాలజీ, విచ్ఛిన్నకర శక్తుల పట్ల వారి వైఖరి, భావ సారూప్యతతో మాకు ఏకీభావం ఉంది. కానీ సీట్ల లెక్కలు కుదరకపోవడంతోనే వారితో పొత్తు సాధ్యం కాలేదు. మాకు 105 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉండటంతో వారు అడిగిన సీట్లు ఇవ్వడం సాధ్యం కాలేదు. 115 మంది అభ్యర్థులను ఏకకాలంలో ప్రకటించడంతో విపక్షాలు కకావికలం అయ్యాయి. కేసీఆర్ను ఎదుర్కోవడంలో గందరగోళంలో పడ్డాయి.

మరోవైపు బీఆర్ఎస్లో టికెట్ రాని వారు తమ పార్టీల్లోకి వస్తారనే కాంగ్రెస్, బీజేపీల ఆశలు అడియాశలయ్యాయి. సర్వేలు, వివిధ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం 90కి పైగా సీట్లలో బీఆర్ఎస్ గెలుస్తుంది. హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ బాధ్యతలు స్వీకరిస్తారు. మేము 99 శాతం టికెట్లు ప్రకటించాం. ప్రతిపక్షాలు అప్లికేషన్లు అమ్ముకుంటూ రేపు టికెట్లు కూడా అమ్ముకునే పరిస్థితిలో ఉన్నాయి..' అని ఆరోపించారు.

**జాతీయ స్థాయిలో బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు**

'మేము బీజేపీతో కుమ్మక్కయ్యామనడం అర్థరహితం. జాతీయ స్థాయిలో బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయి. కేసీఆర్‌తో సరిపోయే



నాయకులెవరూ తెలంగాణలో లేరు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా తెలంగాణలో రాజకీయ అస్థిరత లేదు. మా సీఎం అభ్యర్థి కేసీఆర్. కాంగ్రెస్, బీజేపీల సీఎం అభ్యర్థులెవరో చెప్పగలరా? ఢిల్లీ నుంచి వచ్చే సీల్ కవర్ ముఖ్యమంత్రులు కావాలా.. ప్రజా నాయకుడు కేసీఆర్ కావాలో ప్రజలే తేలుస్తారు..' అని కేటీఆర్ అన్నారు. జీ 20 సమావేశాలకంటే టీ 20 మ్యాచ్లపై ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపారని, రొటేషన్లో వచ్చిన అవకాశానికి బాకా కొట్టుకునే ప్రయత్నం బెడిసి కొట్టిందని విమర్శించారు.

**ఆంధ్ర పరిణామాలపై ఆసక్తి లేదు**

'ఏపీలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై మేమెందుకు కామెంట్ చేయాలి. ఆంధ్రా రాజకీయాలు, అక్కడి పరిణామాలతో మాకు సంబంధం లేదు. వాటిపై మాకు ఆసక్తి లేదు. అది వారి తలనొప్పి. ఏపీ పరిస్థితులు, కేసు పూర్వాపరాలు తెలియకుండా తీర్పులు ఇవ్వలేం. మేం తెలంగాణ పాలనపై మాత్రమే దృష్టి కేంద్రీకరించాం. మాకు ఇక్కడ ఇతర తలనొప్పులు ఉన్నాయి. ఇక్కడ యూ ట్యూబ్ చానెళ్లు పెట్టి సీఎంను రోజూ తిడుతున్నారు. రన్నింగ్ కామెంటరీ చేయడం జాతీయ పార్టీ పనికాదు. జాతీయ అంశాలపై మాట్లాడాలి..' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# జైల్లోనే బాబు

విజయవాడ, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అరెస్టయిన ప్రధాన ముద్దాయి, టీడీపీ అధినేత చంద్రబా బు నాయుడికి ఏసీబీ కోర్టులో ఊరట దక్కలేదు. ఆయన తరపున దాఖలైన హౌజ్ రిమాండ్ కస్టడీ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు మంగళవారం సాయంత్రం కొట్టేసింది. ఏపీ సీఐడీ వాదనతో ఏకీభవించిన కోర్టు.. జైల్లోనే ఆయనకు భద్రత ఉంటుందని స్పష్టంగా పేర్కొంటూ హౌజ్ రిమాండ్ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు తీర్పునిచ్చింది. ఇంటి కంటే జైలు వద్దే భద్రత ఎక్కువ అని భావిస్తున్నట్టు న్యాయమూర్తి పేర్కొ న్నారు. ఎన్ఎస్జీ ప్రొటెక్ట్ చేసే వ్యక్తిగా ఓ ఇంటి వద్ద ఆ స్థాయి భద్రత కల్పించలేమని పేర్కొంటూ హౌస్ రిమాండ్ పిటిషన్‌ను కోర్టు కొట్టివే సింది. హౌస్ రిమాండ్ పిటిషన్‌పై పిటిషనర్ చేసిన వాదలపై సంతృప్తి చెందలేదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. రిమాండ్ రిపోర్టులో దాఖ లు చేసిన పత్రాలు ఇవ్వాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కో రారు. అరెస్టు సమయంలో కాల్ రికార్డులను భద్రపర్చాలని మరోమా రు చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టును కోరారు. పిటిషన్‌పై సోమవారం, మంగళవారం సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. చంద్రబా బు ఆరోగ్యం బాగానే ఉందని, జైల్లో పూర్తి స్థాయి భద్రత కల్పించా మని అదనపు ఏజీ న్యాయస్థానానికి తెలిపారు. జైల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోనూ పోలీసు భద్రత ఉన్నట్లు కోర్టు దృష్టికి తీసు కెళ్లారు. 24 గంటలూ పోలీసులు విధుల్లోనే ఉంటున్నారని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వైద్య సదుపాయం కూడా ఏర్పాటు చేశామని అన్నారు. రాజమహేంద్ర కేంద్రకారాగారంలో 50 అడుగుల ఎత్తైన గోడలు ఉన్నాయని అదనపు ఏజీ కోర్టుకు తెలిపారు. ఆర్థిక నేరాల్లో సాక్ష్యాలను ప్రభావం చేసే అవకాశం ఉండటం వల్ల.. చంద్రబాబును హౌస్ రిమాండ్‌కు అనుమతించవద్దని న్యాయస్థానాన్ని కోరారు. చం ద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. ఆయనకు జైలులో ప్రమాదం పొంచి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కరుడుగట్టిన నేరస్థులు, ఆయుధాలు వాడిన నేర స్థులు అదే జైల్లో ఉన్నారని, చంద్రబాబుకు ముప్పు ఉన్న నేపథ్యం లోనే ఎన్ఎస్జీ భద్రత కల్పించారని లూథ్రా కోర్టుకు తెలిపారు. కేంద్రం కల్పించిన సెక్యూరిటీకి సంబంధించిన అంశంపై ఏపీ ప్రభుత్వం జో క్యం చేసుకునేందుకు అవకాశం లేదని కోర్టుకు విన్నవించారు. హౌస్ రిమాండ్‌కు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును లూ థ్రా వివరించారు. ఇందుకు గౌతం నవలాఖ కేసును ఉదహరించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి చంద్రబాబు హౌస్ రిమాం డ్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ తీర్పు వెలువరించారు.రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబుకు ముప్పు లేదని.. ఆయన పూర్తి భద్రతలో ఉన్నారని.. జైలులో ప్రత్యేక గది, ఇంటి భోజ నం, మందులు, వ్యక్తిగత సహాయకుడిని కల్పించామని, చంద్రబాబు బయట ఉంటే సాక్షులని ప్రభావితం చేసే అవకాశముందని.. గృహ నిర్బంధం పిటిషన్‌కి విచారణ అర్హత లేదని.. పిటిషన్ తిరస్కరించా లని సీఐడీ తరపున గట్టి వాదనలు వినిపించారు సుధాకర్ రెడ్డి. ఇరు వర్గాల వాదనలు విన్న విజయవాడ ఏసీబీ న్యాయమూర్తి.. సీఐడీ వాదనలతోనే ఏకీభవించారు. చంద్రబాబు హౌజ్ కస్టడీ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తీర్పు ఇచ్చారు.

**నేడు హైకోర్టులో విచారణ**

ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్మెంట్ మార్పు కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో నేడు విచారణ జరగనుంది. ఇప్పటికే బెయిల్ కోసం చం ద్రబాబు తరపు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. నేడు ఉదయం పిటీషన్ విచారణకు రానుంది. నేడు హైకోర్టులో చంద్రబా బు లంచ్ మోషన్ పిటిషన్ విచారణకు రానుంది. రిమాండ్ ఉత్తర్వుల సస్పెన్షన్, ఎఫ్ఐఆర్ స్క్వాష్ కోసం చంద్రబాబు తరపు న్యాయవా దులు పిటిషన్ వేశారు. నేడు హైకోర్టులో 11వ నంబర్ కేస్‌గా పిటీషన్ లిస్ట్ అయింది.




# స్వచ్ఛబడిని సందర్శించిన యూనిసెఫ్ బృందం

## వినూత్న కార్యక్రమాల పట్ల కితాబు.. రూరల్ గ్రామాల్లోని పాఠశాలల పరిశీలన

సిద్దిపేట, సెప్టెంబర్ 12, మనం ప్రతినిధి: మహిళల ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుతూ క్లాత్‌ప్యాడ్‌ల వినియోగం, ప్లాస్టిక్ వాడకంతో వచ్చే ముప్పును వివరిస్తూ స్టీల్‌బ్యాంక్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలతో పాటు ఆరోగ్యం పట్ల, పరిసరాల పట్ల అవగాహన పెంచుతూ బడిలో నేర్పే పాఠాల లాగానే స్వచ్ఛబడిలో పాఠాలు నేర్పుతూ ప్రజలను ఆరోగ్యవంతులను చేస్తున్న స్వచ్ఛబడిని మంగళవారం ప్రపంచ ప్రతినిధుల బృందం సందర్శించింది. స్వచ్ఛబడిని సందర్శించడానికి వచ్చిన బృందానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్‌లు స్వాగతం పలికారు. స్వచ్ఛబడిలోని క్లాత్‌బ్యాంక్‌ను, స్టీల్ బ్యాంక్‌ను, చెత్తతో తయారు చేసే సేంద్రియ ఎరువు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బృందానికి పట్టణంలో ప్లాస్టిక్ నివారణకు చేస్తున్న కార్యక్రమాలను ప్రతి రోజు ఉదయాన్నే చెత్తబండి వాహనంతో చెత్తను సేకరించడమే కాకుండా వాహనానికి మైకులను ఏర్పాటు చేసి ఏవిధంగా అవగాహన కల్పిస్తున్నారో వారికి వివరించారు. ప్రతి ఆదివారం మటన్, చికెన్ దుకాణాలలో ప్లాస్టిక్ సంచులకు బదులుగా స్టీల్ బాక్సులను తెచ్చుకునేలా అవగాహన కల్పించి ప్రజలను ఎలా చైతన్యవంతులను చేశారో సవివరంగా తెలిపారు. ప్రతి రోజు ఉదయాన్నే చెత్తబండి ద్వారా సేకరించిన చెత్తను మూడు రకాలుగా వేరు చేసి వాటిని ఏ విధంగా వినియోగించవచ్చో వర్మి కంపోస్ట్‌ను స్వచ్ఛ బడిలో తయారు చేసి ఏ విధంగా వినియోగిస్తున్నారో తెలిపరు. పట్టణ ఆర్‌పిలు ఆంబిటస్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు తమ గృహ సముదాయాలలో వెలువడే చెత్తతో హోం కంపోస్ట్‌ను ఎలా తయారు చేసుకుంటున్నారో తెలిపారు. సిద్దిపేట జిల్లాలో ఋతుప్రేమ వంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలకు ఋతుస్రావ కప్పులు, బట్ట ప్యాడ్‌ల వినియోగానికి సంబంధించిన వీడియో సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా వారికి చూపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి స్వచ్ఛమైన నీటిని మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు అందిస్తున్న తీరును, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణము, బస్తీ దవాఖానాలు, ప్రతి మంగళవారం మహిళల ఆరోగ్యం కోసం మహిళా దవాఖానాలు, కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా పంటలను పండిస్తున్న తీరును, నీడలేని నిరుపేదలకు ప్రభుత్వమే సొంత డబ్బులతో నిర్మించి ఇస్తున్న గృహ సముదాయాలను వంటి విషయాలను ప్రొజెక్టర్ ద్వారా చూపించారు. సందర్శించిన 30 మంది విదేశీ ప్రతినిధులను గొల్లబామ శాలువాతో సత్కరించారు. గొల్లబామ చీరలు, శాలువలు చేనేత కార్మికులు నేస్తారని, ఇండియాలో జరిగిన జి 20 సదస్సులో కూడా గొల్లభామ చీరల ఎగ్జిబిషన్ జరిగిందని వారికి వివరించారు.

**తెలుగులో మాట్లాడిన కెన్యా మహిళ**

సందర్శనకు వచ్చిన బృందంలోని టీనా అనే కెన్యా మహిళ తెలుగులో మాట్లాడి అందరినీ మంత్రముగ్ధులను చేసింది. సందర్శించిన బృందంలో జర్మనీ, థాయ్‌లాండ్, వర్జీనియా, పర్శియా, లండన్, అర్జెంటీనా, సౌత్ ఆఫ్రికా, కెన్యా, జైన్, బ్రెజిల్, టర్కీ, స్పెయిన్, బంగ్లాదేశ్, మలేషియా, కొలంబియా, మెక్సికో, జెనీవా దేశాల నుండి ఉన్నారు.

**రూరల్ మండలంలోని గ్రామాల సందర్శన**

సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవాపూర్, చిన్నగుండవెల్లి గ్రామాల్లోని పాఠశాలలను యూనిసెఫ్ బృందం సందర్శించింది. గ్రామస్తులు డప్పులు, బోనాలు, ర్యాలీతో ఘనంగా స్వాగతించారు. పాఠశాలలో ఇంకుడుగుంత, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, తరగతి గదులు, అంగన్‌వాడి టీచర్లు ఏర్పాటు చేసిన పోషక ఆహార పదార్థాల స్టాల్‌ను, కంపోస్ట్ ఎరువు, స్వచ్ఛ నీటి వినియోగాన్ని సందర్శించారు. గ్రామ మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలాడుతూ ఉత్సాహంగా గడిపారు. పాఠశాల విద్యార్థులు చేసిన మల్లకంబ విన్యాసాలను తిలకించారు. పాఠశాలలోని అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామస్తుల మర్యాదలను విద్యార్థుల ప్రతిభకు వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఎం కన్సల్‌టెంట్ చెన్నారెడ్డి, డిపిఓ దేవకి దేవి, ఎంపిడిఓ, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.





# 17న విజయభేరికి జాతరలా తరలి రావాలి

- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): హైదరాబాద్ వేదికగా తొలిసారి ఈనెల 15, 16, 17 తేదీల్లో జరిగే సీడబ్ల్యూసీ సమావేశాలు చరిత్రాత్మకం కానున్నాయని, చివరి రోజు రాజీవ్గాంధీ ప్రాంగణంలో జరిగే విజయభేరి సభకు ప్రజలు జాతరలా తరలిరావాలని సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క పిలుపునిచ్చారు. ఖమ్మంలోని డీసీసీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. సభను విజయవంతం చేయడానికి నేతలు, కేడర్ ప్రజాక్షేత్రంలోకి కదలి వెళ్లాలని సూచించారు. సభలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పలు డిక్లరేషన్లు పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ప్రకటిస్తారని, ఇవి ప్రజల భవిష్యత్తు మార్చే పునాదిరాళ్లు అవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఇన్చార్జి, మహారాష్ట్ర మాజీ మంత్రి ఆరీఫ్ నసీంఖాన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణలో లూటీ చేసి.. మహారాష్ట్రలో ఖర్చు పెడుతున్నారని ఆరోపించారు.

**సన్నాహకంలో ఆగ్రహావేశాలు**

ఖమ్మం పార్లమెంటరీ స్థాయి సన్నాహక సమావేశానికి ఏడు నియోజకవర్గాల నుంచి టికెట్ ఆశిస్తున్న వారితోపాటు వారి అనుచరులు హాజరయ్యారు. తమ నేతకే టికెట్ ఇవ్వాలని, పాత నేతలను కాదని కొత్త వారికి ఇస్తే సహించేది లేదని నినాదాలు చేశారు. మాజీ ఎంపీ వీహెచ్ మాట్లాడుతుండగా నినాదాలు ఒక్కసారిగా మిన్నంటాయి. వేదికపై కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి, సీఎల్పీ నేత భట్టి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉండగానే కార్యకర్తలు ఆందోళనకు దిగగా... భట్టి, పొంగులేటి వారిని వారించడంతో గొడవ సద్దుమణిగింది. మొత్తంగా ఈ సన్నాహక సమావేశం చివరి వరకు రసాభాసగా సాగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త భవనంలో రోజుకో కొత్త అంశం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రోజుకో కొత్త అంశాన్ని తెరపైకి తెస్తోంది. ఇప్పటికే జమిలి ఎన్నికలు, ఇండియా పేరు మార్పు, పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు వంటి అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్నాయి. ఇదే సమయంలో కేంద్రం మరో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్తగా నిర్మించిన నూతన పార్లమెంట్‌లో త్వరలో సమావేశాలు నిర్వహించబోతున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. కొత్త భవనంలో తొలిసారి సమావేశాలు నిర్వహిస్తున్న వేళ ఉద్యోగుల డ్రెస్ కోడ్ మార్చినట్లు తెలుస్తోంది. హౌస్ ఉద్యోగుల కోసం కొత్త యూనిఫామ్‌ను రూపొందించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఉద్యోగుల కొత్త వేషధారణ భారతీయ స్ఫూర్తితో ఉంటుందని పేర్కొన్నాయి. వారిచ్చిన సమాచారం మేరకు.. పార్లమెంట్ హౌస్‌లో ఉన్న మార్షల్స్ సఫారీ సూట్‌లకు బదులుగా క్రీమ్ కలర్ కుర్తాలు, పైజామా ధరిస్తారని తెలిసింది. దీంతోపాటు పీజీడీ (పార్లమెంటరీ గార్డ్ డైరెక్టరేట్) డ్రెస్‌లో కూడా మార్పు ఉంటుంది. అలాగే మహిళా ఉద్యోగులు కొత్త డిజైన్ చీరలు ధరిస్తారు. సెక్రటేరియట్ ఉద్యోగులు క్లోజ్డ్ నెక్ సూట్ స్థానంలో మెజెంటా లేదా డార్క్ పింక్ నెహ్రూ జాకెట్ ఉంటుంది. పార్లమెంట్ హౌస్‌లోని పురుష ఉద్యోగుల చొక్కాలు ముదురు గులాబీ రంగులో ఉంటాయి. వాటిపై తామర పువ్వు ఉంటుంది. ఆ చొక్కాకు అనుసంధంగా వారు ఖాకీ ప్యాంట్ ధరించనున్నారు. దీంతోపాటు ఉభయ సభల్లోని మార్షల్స్ మణిపురి తలపాగాలు ధరిస్తారు. పార్లమెంట్ భవనంలో భద్రతా సిబ్బంది వేషధారణ కూడా మారబోతోంది. సఫారీ సూట్‌లకు బదులుగా మిలటరీ తరహా దుస్తులు ధరించనున్నారు. ఉద్యోగుల కొత్త యూనిఫామ్‌ను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) రూపొందించింది. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఐదురోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు కేంద్రం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 18వ తేదీన పాత భవనంలో సమావేశాలు ప్రారంభమవుతాయని, ఆ తర్వాత వినాయక చవితిని పురస్కరించుకొని సెప్టెంబర్ 19 నుంచి ఈ సమావేశాలు కొత్త భవనంలో కొనసాగుతాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. గణేశ్ చతుర్థి సందర్భంగా కొత్త భవనంలో పూజ నిర్వహించిన తర్వాత సమావేశాలను కొనసాగించనున్నారు. అయితే, ప్రత్యేక సమావేశాల అజెండాను మాత్రం ప్రభుత్వం వెల్లడించలేదు. ఈ సమావేశాల అజెండా ఏంటో తెలియజేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు జమిలి ఎన్నికల కోసం ప్రత్యేక బిల్లు, ఇండియా పేరు మార్పు వంటి కీలక బిల్లులను కేంద్రం ఈ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ బిల్లులు ఆమోదం పొందితే నూతన పార్లమెంట్ మొదటి సమావేశంలోనే దేశ చరిత్రలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టినట్లవుతుందని అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## అతడి వల్లే హిట్‌మ్యాన్ ఈ స్థాయికి వచ్చాడు..




● గంభీర్ ఆసక్తికర కామెంట్స్

భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ వల్లే రోహిత్ శర్మ ఇంత గొప్ప ప్లేయర్గా ఎదిగాడని మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ అన్నాడు. కెరీర్ ఆరంభంలో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన రోహిత్ ఆ తర్వాత ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్గా ఎదిగాడని గంభీర్ వ్యాఖ్యానించాడు. 'ప్రతిభను ప్రోత్సహించడంలో ధోనీ స్టైలే వేరు. కెరీర్ ఆరంభంలో ఎన్నో ఇబ్బందులు పడ్డ రోహిత్కు మహీ అండగా నిలిచాడు. అందుకే మనం ఇప్పుడు రోహిత్లో ఇంతటి విధ్వంసక వీరుడిని చూడగలుగుతున్నాం' అని గౌతీ అభిప్రాయపడ్డాడు. వన్డే క్రికెట్లో మరే ప్లేయర్కు సాధ్యం కాని రీతిలో మూడు డబుల్ సెంచరీ బాదిన రోహిత్ను ధోనీ ఎంతగానో ప్రోత్సహించాడని, దాని ఫలితంగానే భారత్కు గొప్ప ఓపెనర్ దక్కాడని గంభీర్ వెల్లడించాడు. 2007 టీ20 ప్రపంచ కప్లో ధోనీ సారథ్యంలోనే రోహిత్ ఆడాడు. అయితే.. మిడిలార్డర్ నుంచి ఓపెనర్గా ప్రమోషన్ పొందిన తర్వాత రోహిత్ భారీగా పరుగులు సాధించిన విషయం తెలిసిందే. ఆసియాకప్ సూపర్-4లో భాగంగా శ్రీలంతో మ్యాచ్లో హిట్మ్యాన్ అర్ధశతంకతో చెలరేగాడు. దాంతో వన్డే కెరీర్లో 10 వేల పరుగుల మైలురాయిని దాటాడు. అయితే తొలి 100 ఇన్నింగ్స్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయిన రోహిత్.. ఆ తర్వాత దంచికొడుతున్నాడు. వన్డే క్రికెట్లో హిట్మ్యాన్ తొలి 100 ఇన్నింగ్స్లో 2,752 పరుగులు మాత్రమే చేశాడు. ఆ తర్వాత 141 ఇన్నింగ్స్లో 7,248 రన్స్ చేసి పది వేల పరుగుల వీరుల జాబితాలో చేరాడు.

## ఎవరయ్యా నువ్వు.. ఇంత టాలెంటెడ్‌గా ఉన్నావ్?

కొలంబో: 'దునిత్ వెల్లలాగే' క్రికెట్ ప్రపంచంలో మారుమోగుతున్న పేరు. ఈ 20 ఏళ్ల శ్రీలంక యువ స్పిన్నర్ సంచలన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆసియాకప్ 2023లో భాగంగా భారత్తో జరిగిన సూపర్ 4 మ్యాచ్లో(5/40) ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఈ ఐదు వికెట్లు కూడా టీమిండియా కీలక బ్యాటర్లవి కావడం విశేషం. శుభ్మన్ గిల్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యాలను పెవిలియన్ చేర్చి భారత్ పతనాన్ని శాసించాడు. 80 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన టీమిండియాను వెల్లలాగే అతలాకుతలం చేశాడు. 11వ ఓవర్లో బౌలింగ్కు దిగిన అతను ముందుగా శుభ్మన్ గిల్ను క్లీన్ బౌల్ చేశాడు. 14వ ఓవర్లలో సెంచరీ హీరో విరాట్ కోహ్లీని క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. 16వ ఓవర్లో హాఫ్ సెంచరీతో క్రీజులో సెట్ అయిన రోహిత్ శర్మను క్లీన్ బౌల్ చేశాడు. దాంతో 11 పరుగుల వ్యవధిలోనే టీమిండియా మూడు వికెట్లు కోల్పోయింది. అనంతరం కీలక భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఇషాన్-రాహుల్ జోడిని విడదీసాడు. కేఎల్ రాహుల్ను క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. తద్వారా భారత టాప్-4 బ్యాటర్లను పెవిలియన్ చేర్చిన తొలి బౌలర్గా చరిత్రకెక్కాడు. ఆ కొద్దిసేపటి హార్దిక్ పాండ్యాను ఔట్ చేసి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఈ ప్రదర్శనతో హీరోగా మారిన దునిత్ వెల్లలాగే పేరు సోషల్ మీడియా వేదికగా మారుమోగుతోంది. అతని బ్యాక్ రౌండ్ తెలుసుకునేందుకు నెటిజన్లు తెగ ఆసక్తి కనబరుస్తున్నారు.

'ఎవడ్రా నువ్వు ఇంత టాలెంటెడ్గా ఉన్నావ్'అంటూ మీమ్స్ ట్రెండ్ చేస్తున్నారు. ఇక 2003లో కొలంబోలో జన్మించిన వెల్లలాగే సెయింట్ జోసెఫ్ కాలేజీలో విద్యను పూర్తి చేశాడు. గతేడాది పల్లెకెలె వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్తో అంతర్జాతీయ క్రికెట్లోకి అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఒకే ఒక టెస్ట్ పాకిస్థాన్తో ఆడిన వెల్లలాగే.. మూడు ఫార్మాట్లలో కలిసి 16 వికెట్లు తీసాడు. శ్రీలంక అండర్ 19 ప్రపంచకప్కు సారథిగా వ్యవహరించిన వెల్లలాగే.. స్కాట్లాండ్, ఆస్ట్రేలియా జట్లపై ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. అండర్ 19 ప్రపంచకప్లో అతనే టాప్ పెర్ఫామర్. మొత్తం 17 వికెట్లు తీసాడు. బ్యాటింగ్లో 264 పరుగులు చేసి శ్రీలంక తరఫున టాప్ స్కోరర్గా నిలిచాడు. అండర్ 19 ప్రపంచకప్లో ఆస్ట్రేలియాపై హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. సౌతాఫ్రికాపై 113 పరుగులతో సత్తా చాటాడు.




# స్కోరింగ్ గేమ్‌లో శ్రీలంక చిత్తు..

## ఫైనల్ చేరిన టీమిండియా!

కొలంబో: ఆసియాకప్ 2023లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. శ్రీలంకతో జరిగిన సూపర్-4 మ్యాచ్లో టీమిండియా 41 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ టోర్నీలో టీమిండియాకు ఇది హ్యాట్రిక్ విజయం. శ్రీలంక స్పిన్నర్ల ధాటికి బ్యాటర్లు విఫలమైనా.. బౌలర్లు అసాధారణ ప్రదర్శనతో సత్తా చాటారు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 49.1 ఓవర్లలో 213 పరుగులకు కుప్పకూలింది. రోహిత్ శర్మ(48 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఇషాన్ కిషన్(61 బంతుల్లో ఫోర్, సిక్సర్తో 33), కేఎల్ రాహుల్(44 బంతుల్లో 2 ఫోర్లతో 39) పర్వాలేదనిపించారు. చివర్లో అక్షర్ పటేల్(26, సిరాజ్(5 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. లంక బౌలర్లలో దునిత్ వెల్లలాగే(5/40) ఐదు వికెట్లతో సత్తా చాటగా.. చరిత్ అసలంక (4/14) నాలుగు వికెట్లు తీసాడు. మహీశ్ తీక్షణకు ఓ వికెట్ దక్కింది. అనంతరం లక్ష్య చేధనకు దిగిన శ్రీలంక 41.3 ఓవర్లలో 172 పరుగులకు కుప్పకూలింది. ధనంజయ డిసిల్వా (66 బంతుల్లో 5 ఫోర్లతో 41), దునిత్ వెల్లలాగే(46 బంతుల్లో 3 ఫోర్లు, సిక్సర్తో 42 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్(4/43) నాలుగు వికెట్లతో సత్తా చాట గా.. జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా రెండేసి వికెట్లు తీసారు. మహమ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యాకు తలో వికెట్ దక్కింది. ఈ విజయంతో టీమిండియా ఆసియాకప్ ఫైనల్ బెర్తు ఖరారు చేసుకుంది. 214 పరుగుల స్వల్ప లక్ష్యచేధనకు దిగిన శ్రీలంకకు టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా దిమ్మతిరిగే షాకిచ్చాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే ఓపెనర్ పాతుమ్ నిస్సంక(6)ను కీపర్ క్యాచ్గా పెవిలియన్ చేర్చాడు. క్రీజు లోకి వచ్చిన కుశాల్ మెండిస్ మూడు బౌండరీలతో జోరు కనబర్చగా.. బుమ్రా స్టన్నింగ్ డెలివరీతో క్యాచ్ ఔట్ చేశాడు. ఆ వెంటనే మరో ఓపెనర్ దిముత్ కరుణ రత్నే(2) మహమ్మద్ సిరాజ్ ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన సదీర సమర విక్రమార్క, చరిత్ అసలంక ఆచితూచి ఆడటంతో శ్రీలంక పవర్ ప్లేలో మూడు వికెట్లకు 39 పరుగులు చేసింది.



సినిమా ఇండస్ట్రీలో ప్రతి ఏడాది పదుల సంఖ్యలో కొత్త తరహా భామలు సినిమా ఇండస్ట్రీలోకి ప్రవేశిస్తున్నారు. అయితే వారిలో ఎవరో ఒక్కరు మాత్రమే మంచి క్రేజ్ అందుకుంటున్నారు. ఇక కొంతమంది సీనియర్ హీరోయిన్స్ అయితే నేటి తరం హీరోయిన్స్ కు కూడా గట్టి పోటీని అయితే ఇస్తున్నారు. ఇక అలాంటి వారిలో నయనతార టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఎంతో మంది బ్యూటీలు వస్తున్నారు వెళ్తున్నారు

## నయన్ రెమ్యునరేషన్.. ఏమి డిమాండ్ బాబోయ్!

కానీ నయనతారకు పోటీగా మాత్రం ఎవ్వరు నిల బడడం లేదు. ఎందుకంటే ఏదైనా పాత్ర కోసం నయన తారను ఫిక్స్ చేసుకుంటే మాత్రం దర్శకనిర్మాతలు మరో ఆలోచన చేయడం లేదు. ఆమెకు ఆల్టర్ నేటివ్గా ఇప్పుడు ఏ హీరోయిన్స్ కూడా ఇండస్ట్రీలో లేరు అనేలా ఆమె కెరీర్ కొనసాగుతోంది. ఆమె ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 20 ఏళ్లు పూర్తయింది. ఇక నయనతార రెమ్యునరేషన్ ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉంది. సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా ఆమె ముందుకు కొనసాగుతోంది. ఇక ప్రస్తుతం అయితే సౌత్ ఇండస్ట్రీలోనే అత్యధిక స్థాయిలో రెమ్యునరేషన్ అందుకుంటున్న హీరోయిన్స్ లిస్టులో కూడా ఆమె నెంబర్ వన్ పొజి షన్లోకి చేరడం విశేషం. ఇక సమంత ఆ తరహా రేంజ్ లో క్రేజ్ అందుకుంటున్నప్పటికీ కూడా ఆమె పారితోషకం ఆరు కోట్లు దాటలేదు. కానీ ఇప్పుడు నాయనతార 10 కోట్లకు దాటినట్లుగా తెలుస్తోంది. జిఎస్టితో కలిపి ఆమె 11 కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం చెన్నై వర్గాల్లో కూడా ఇదే హాట్ టాపిక్గా మారుతుంది. నయనతారను కూడా అవకాశాలు పెరుగుతు న్నాయి. ఇక ప్రముఖ దర్శక నిర్మాతలు కూడా ఆమెతో సినిమా లు చేసేందుకు గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం లైనప్లో అయితే ఎక్కువగా లేడి ఓరియెంటెడ్ ప్రాజెక్టులు ఉన్నాయి. అలాగే బాలీవుడ్ ఇండస్ట్రీ నుంచి కూడా ఆమెకు జవాన్ తర్వాత అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. కొంతమంది బాలీవుడ్ దర్శకులు కూడా ఇప్పటికే నయనతారను సంప్రదించినట్లు సమాచారం. ఇక నెక్స్ట్ అయితే నయనతార నుంచి జయం రవితో ఒక సినిమా రాబోతోంది. ఇక సౌత్ ఇండస్ట్రీలోనే మరో రెండు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. పెళ్లి అయిన తర్వాత ఒక తల్లిగా భార్యగా తన జీవితాన్ని కొన సాగిస్తున్న నయనతార ఇంకా అగ్ర హీరోయిన్ గా పారితోషకం అందుకుంటూ తన డిమాండ్ ను పెంచుకుంటోంది. ఒక విధంగా ఇటీవల కాలంలో ఇది బెస్ట్ రికార్డు అని చెప్పవచ్చు. మరి ఆమె క్రేజ్ ఇంకా ఎన్ని రోజులు కొనసాగుతుందో చూడాలి.

## నాలుగు నెలలు షూటింగ్‌కు ప్రభాస్ బ్రేక్..?

బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోల్లో టాప్లో ఉంటాడు ప్రభాస్. ఈ గ్లోబల్ స్టార్ యాక్టర్ ఖాతాలో సలార్తోపాటు కల్కి 2898 ఏడీ సినిమాలున్నాయి. ఈ రెండు పాన్ ఇండియా సినిమాలు కాగా.. టాలీవుడ్ డైరెక్టర్ మారుతితో కలిసి రాజా డీలక్స్ (వర్కింగ్ టైటిల్) కూడా చేస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుందని తెలిసిందే. అయితే వరుసగా ఏదో ఒక సినిమా షూటింగ్ షెడ్యూల్తో బిజీగా ఉంటున్న ప్రభాస్ విశ్రాంతి తీసుకోబోతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్చల్ చేస్తోంది. ప్రభాస్ మోకాలి ఆపరేషన్ కోసం యూరప్ వెళ్లాడని తెలిసిందే. దీనికోసం ప్రభాస్ యూరఫ్లో 1 -2 నెలలు ఉండబోతున్నాడట. భారత్కు తిరిగొచ్చిన తర్వాత 6 నుంచి 7 వారాలు విశ్రాంతి తీసుకోవాలని ప్లాన్ చేసుకున్నట్టు ఫిలింనగర్ సర్కిల్లో ఓ వార్త హల్చల్ చేస్తోంది. ఈ లెక్కన ప్రభాస్ వచ్చే 3-4 నెలలపాటు సినిమా షూటింగ్లేమీ పెట్టుకోవడం లేదన్నమాట. ప్రశాంత్ నీల్ డైరెక్షన్లో నటిస్తున్న సలార్ పార్ట్-1 టీజర్ విడుదల చేయగా.. డార్క్షేడ్స్ బ్యాక్డ్రాప్లో వచ్చే స్టన్నింగ్ విజువల్స్ మధ్య ప్రభాస్ ఎంట్రీ సీన్లు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి.



మనం సినిమా manamcinema

## వామ్మో దక్షా.. ఏంటా అందాలు..!

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ దక్ష నగార్కర్‌కి పరిచయం అవసరం లేదు. చేసింది చాలా తక్కువ సినిమాలు అయినా, గుర్తింపు మాత్రం చాలా తొందరగానే సంపాదించుకుంది. అయితే, గుర్తింపు వచ్చినా, స్టార్ హీరోయిన్ కాదు కదా, మీడియం రేంజ్ హీరోయిన్ కూడా కాలేకపోయింది. అయితే, ఆమె అందానికి మాత్రం వంక పెట్టే పని లేదు. అయితే, సినిమాల్లో అవకాశాలు రాకున్నా, సోషల్ మీడియాలో మాత్రం చాలా చురుకుగా ఉంటుంది. తాజాగా కొన్ని ఫోటోలు షేర్ చేయగా, అవి వైరల్ గా మారాయి. సూపర్ మోడల్ లాగా ముస్తాబై కనిపించింది. చాలా స్టైలిష్‌గా ఉంది. ఆ డ్రెస్ కూడా స్పెషల్‌గా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఇక ఆ డ్రెస్‌లో నుంచి తన అందాలు క్లియర్‌గా కనిపించేలా డిజైన్ చేయడం విశేషం. మరోవైపు థైస్ షో కూడా చేసింది. ఇక, కళ్లకు గాగుల్స్ పెట్టి, హెయిర్ లీవ్ చేసి, స్టైలిష్‌గా ఫోజులు ఇచ్చింది.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.